నిర్భయవార్త
తెలుగు దినపత్రిక
NIRBHAYA VARTHA
Digital Editions
www.nirbhayavaartha.in
https://nirbhayavaartha.in

నిర్భయవార్త
తెలుగు దినపత్రిక
NIRBHAYA VARTHA TELUGU DAILY




సంపుటి : 13 సంచిక : 191 రంగారెడ్డి | శుక్రవారం 13 నవంబర్ 2026 | ఎడిటర్ : బవనారి రవికుమార్ | 13-11-2026 November | పేజీలు : 8 | వెల : రూ॥ 1-00

Circulated To: Hyderabad-Rangareddy-Nizamabad-Warangal-Mulugu-Yadadri-Nalgonda-Karimnagar-Khammam-Medak-Sangareddy-Siddipet-Medchal-Jagityal-Vemulawada

ప్రెస్ రిలీజ్‌ల కాలం పోయింది..

ఇప్పుడంతా ఇన్‌స్టా రీల్స్..!



ఢిల్లీ, నవంబరు 12 : మీడియాతో తనకు సుదీర్ఘ కాలంగా అనుబంధం ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మీడియా ప్రపంచంలో సాధ్యం కానిదంటూ ఏదీ లేదని ఆయన చెప్పారు. విపత్తులు, సంక్షోభాల సమయంలో క్షేత్రస్థాయి రిపోర్టర్‌లు కథనాల కోసం ఎంతదూరమైనా వెళ్తారని ప్రశంసించారు. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో జర్నలిస్టుల కోసం దీపావళి మిలన్ పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగించారు.విలేకరులతో తనకు సుదీర్ఘకాల అనుబంధం ఉన్నదని, బీజేపీలో చేరిన తొలినాళ్లలో మీడియా ఈవెంట్ల కోసం కుర్చీలువేసే బాధ్యత తనదే ఉండేదని, అప్పట్లో తాను విలేకరులతో చాలా విషయాలు మాట్లాడేవాడినని ప్రధాని తెలిపారు. గడిచిన కొన్నేళ్లలో జర్నలిజంలో ఎన్నో మార్పులు వచ్చాయని, సాంకేతికంగా ఎంతో అభివృద్ధి జరిగిందని అన్నారు. ఒకప్పుడు మీడియా సమావేశాల ప్రసారం కోసం అవుట్‌సైడ్ బ్రాడ్‌కాస్ట్ వ్యాన్లను ఉపయోగించేవారని, ఇప్పుడు మొబైల్ ఫోనే బ్రాడ్‌కాస్ట్ వాహనంగా మారిపోయిందని చెప్పారు. గతంలో ఏదైనా కార్యక్రమం జరిగితే పత్రికా ప్రకటనలు ఇచ్చేవారని, ఇప్పుడు సామాజిక మాధ్యమాల విస్తృతితో అన్నీ ఇన్‌స్టా రీల్స్‌లోనే తెలిసిపోతున్నాయని మోదీ అన్నారు. ఈ సందర్భంగా దేశాభివృద్ధి కోసం తమ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రధాని వివరించారు. పేదరిక నిర్మూలన కోసం కృషి చేసినట్లు పేర్కొన్నారు. ఒకప్పుడు గరీబీ హఠావో వంటి నినాదాలు వినిపించేవని, కానీ తమ ప్రభుత్వం గత 12 ఏళ్లలో 50 కోట్ల మందిని దారిద్ర్య రేఖ నుంచి బయటపడేసిందని చెప్పారు. దేశంలో అసాధారణ విజయాలు సాధించినవారు ఎంతోమంది ఉన్నారని, వారి విజయ గాథలను ప్రపంచానికి తెలియజేయాలని విలేకరులను కోరారు.

‘ఒక్కటి కూడా పెండింగ్ ఉండొద్దు’..

22ఎ దరఖాస్తులపై జిల్లా కలెక్టర్లు...
రిజిస్ట్రార్లకు మంత్రి పొంగులేటి కీలక ఆదేశాలు



నిర్భయవార్త ప్రతినిధి : హైదరాబాద్:

ఏండ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న 22ఎ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వేగవంతంగా, క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా అమలు చేసి దరఖాస్తుదారులకు ఉపశమనం కల్పించాలని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. 22-ఎ సమస్యల పరిష్కారానికి ఇటీవల కాలంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు క్షేత్ర స్థాయిలో అమలు పరిష్కారంలో ఎదురవుతున్న సమస్యలు తదితర అంశాలపై గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు, జిల్లా రిజిస్ట్రార్లతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 22-ఎ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో రాష్ట్ర శాసనసభలో ఇచ్చిన హామీలకు అనుగుణంగా జీవో 118, జీవో 76లకు **(మిగతా లో..)**

తెలంగాణ రైతులకు తెలుగులోనే ఏఐ వ్యవసాయ సలహాలు: మంత్రి తుమ్మల



హైదరాబాద్, నవంబరు 12, నిర్భయవార్త ప్రతినిధి :రాష్ట్రంలోని రైతులకు తెలం గాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఇక తెలుగులోనే ఏఐ ఆధారిత వ్యవసాయ సలహాలను వారికి ఇవ్వనుంది. అందుకోనం తెలంగాణలో భారత్ విస్తా ర్ సేవల అమలుకు వ్యవసాయ శాఖ, ఎన్ఐఎస్‌జీ మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని ఆ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. దీంతో రైతు ముంగిటకే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తీసుకెళ్తామని అన్నారు. ఏఐతో ముందుగానే పంట సమస్యల గుర్తింపు.. తద్వారా నష్టాల నివారణ సాధ్య మవుతుందని తెలిపారు. ఈ సాంకేతికతతో వ్యవసా య రంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుడు తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రైతులకు ఆరు కీలక వ్యవసాయ సేవలు.. ఒకే డిజిటల్ వేదికపైకి వస్తాయని వివరించారు.గురువారం హైదరాబాద్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సాగు వ్యయం తగ్గించి.. దిగుబడులు, రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతుల ప్రశ్నలకు ఏఐ వాయిస్ అసిస్టెంట్ 'భారతి' ద్వారా సమాధానాలు ఇస్తుందని తెలిపారు. పంటల సాగు, వాతావరణం, చీడ పీడలు, నేల ఆరోగ్యంపై శాస్త్రీయ సూచనలు కూడా ఇస్తుందని వివరించారు. ఎరువుల వినియోగం, మార్కెట్ ధరలు, ప్రభుత్వ పథకాల వివరాలు కూడా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.155261 హెల్ప్ లైన్ ద్వారా వాయిస్ బాట్ సేవలు ఇప్పటికే అందుబాటులో వచ్చాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుర్తు చేశారు. 15 నుంచి 21 రోజుల్లో తెలుగు వెబ్ పోర్టల్, మొబైల్ యాప్ అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు చెప్పారు. 45 నుంచి 60 రోజుల్లో వాట్సాప్ చాట్ బాట్ సేవలు ప్రారంభించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. సాధారణ ఫోన్ వినియోగించే రైతులకు కూడా వాయిస్ కాల్ ద్వారా సేవలు అందిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు. నాలుగు దశల్లో భారత్ విస్తార్ సేవల విస్తరణకు కార్యాచరణ రూపొందించామని అన్నారు. తెలంగాణ పంటలు, స్థానిక వాతావరణం, రాష్ట్ర ప్రభుత్వ పథకాల సమాచారం అనుసంధానం చేస్తామని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల =ఖవ్ నిధులతో ఈ ప్రాజెక్టు అమలు చేస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వివరించారు.

‘భారత్ సమ్మిట్’ కాదు..

అది భారత వ్యతిరేక సమ్మిట్: కిషన్ రెడ్డి ఫైర్

హైదరాబాద్, నవంబరు 12, నిర్భయవార్త ప్రతినిధి :: హైదరాబాద్ వేదికగా నిర్వహిస్తున్న 'భారత్ సమ్మిట్' పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రభుత్వ సొమ్ముతో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని ఎలా నిర్వహిస్తారని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇది 'భారత్ సమ్మిట్' కాదని, దేశంపై విషం చిమ్మే 'భారత వ్యతిరేక సమ్మిట్' అని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై తప్పుడు ఆరోపణలు చేయడానికే ఈ సమ్మిట్‌ను వేదికగా మార్చుకున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. దేశ అభివృద్ధిని, రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేయడంతో పాటు దేశంలోకి వచ్చే పెట్టుబడులను అడుకునేందుకే ఇలాంటి సదస్సులు నిర్వహిస్తున్నారని దుయ్యబట్టారు.

రాహుల్ గాంధీపై విమర్శలు..


కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేవలం భారత వ్యతిరేక శక్తుల కోసమే పనిచేస్తున్నారని కిషన్ రెడ్డి విమర్శించారు. అసలు రాహుల్ గాంధీ విజన్ ఏంటో దేశ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. మోడీ పాలనలో దేశంలో ఉగ్రవాదం, నక్సలిజం గణనీయంగా తగ్గాయని, పేదరికం, కులమత రాజకీయాలకు అడ్డుకట్ట పడిందని ఆయన గుర్తుచేశారు. అయితే, దేశ అభివృద్ధిని రాహుల్ గాంధీ ఏనాడూ అభినందించలేదని అన్నారు. తెలంగాణ ప్రజలకు



ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై రాహుల్ గాంధీ ఈ 'భారత్ సమ్మిట్' వేదికగా జవాబు చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థ పాలన, విజన్ లేని రాహుల్ గాంధీ డైరెక్షన్‌తో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నమైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రిటైర్డ్ ఉద్యోగులకు కనీసం రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా ఇవ్వలేని దుస్థితి నెలకొందని, హామీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను నిలువునా వెన్నుపోటు పొడిచిందని కిషన్ రెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు.

తెలంగాణ పోలీస్ శాఖలో భారీ ప్రక్షాళన..

నిర్భయవార్త ప్రతినిధి :హైదరాబాద్:



తెలంగాణ పోలీస్ శాఖలో భారీ ప్రక్షాళన చేపడుతూ గురువారం రాష్ట్ర ప్రభుత్వం 21 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈ మేరకు పలు కీలక విభాగాలకు కొత్త అధిపతులను నియమిస్తూ, కొందరు అధికారులకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ బదిలీలలో భాగంగా ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్ డీజీగా సజ్జనార్ నియమితులవ్వగా, ఆయనకు ఎస్పీఎఫ్ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) డీజీగా చారుసిన్హా పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా నాగిరెడ్డి, ఉమెన్ సేఫ్టీ వింగ్ డీజీగా సౌమ్య మిశ్రా బాధ్యతలు స్వీకరించనున్నారు. **(మిగతా 7లో..)**

ప్రమాదం ఏ రూపంలోనైనా రావొచ్చు..

ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండండి: రాజ్‌నాథ్ సింగ్



దిల్లీ, నవంబరు 12 : నిర్భయవార్త ప్రతినిధి :యుద్ధాల తీరు మారుతున్న నేపథ్యంలో ఏ రూపంలోనైనా ముప్పు పొంచి ఉండొచ్చని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. వాటిని ఎదుర్కొనేందుకు, ఆకస్మిక దాడులు నిర్వహించేందుకు సర్వసన్నద్ధంగా ఉండాలని సైన్యానికి పిలుపునిచ్చారు. దిల్లీలో నిర్వహించిన వైమానిక దళ కమాండర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రక్షణ, ప్రతిదాడుల విషయంలో అధునాతన పద్ధతులను బలోపేతం చేసుకోవాల్సిన అవసరముందన్నారు. నిఘా, పర్యవేక్షణ సామర్థ్యాలను నిరంతరం పెంచుకోవాలని, ముప్పును ముందే పసిగట్టి నష్టం సంభవించకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని దిశా నిర్దేశం చేశారు."శత్రువులు కోలుకోవడానికి సమయం ఇవ్వని సామర్థ్యాలను మన రక్షణ దళాలు పెంపొందించుకోవాలి. శత్రువులు ఉన్నపళంగా దాడి చేసినా.. వారి వ్యూహంలో చిక్కుకోకుండా ముందే అప్రమత్తమయ్యేలా బలంగా మారాలి. మన చర్యలు వారి ఊహకందని విధంగా ఉండాలి. గూఢచార, నిఘా యంత్రాంగాలను మరింత బలోపేతం చేసుకోవాలి. ఎలాంటి సవాలునైనా ఎదుర్కొనేందుకు ప్రతిక్షణం సిద్ధంగా ఉండాలి" అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్- రష్యా, ఇజ్రాయెల్- హమాస్ యుద్ధాల గురించి ఆయన ప్రస్తావించారు. ఆధునిక యుద్ధాల్లో రైఫిళ్ల కంటే.. డ్రోన్లు, ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్‌కు ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. ఆత్మాహుతి డ్రోన్లు (కామికాజి), నిఘా డ్రోన్ల వల్ల తలెత్తే సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. సైబర్ యుద్ధాలు, అంతరిక్షంలోనే ఆయుధాలను మోహరించి శత్రువులపై దాడి చేయడం లాంటి అత్యాధునిక యుద్ధ రీతుల కోసం ప్రత్యేక విధానాలను అభివృద్ధి చేయాలని వైమానిక దళానికి పిలుపునిచ్చారు.

నిర్భయవార్త

సంపాదకీయం

శుక్రవారం 13 నవంబర్ 2026

ద్వైపాక్షిక పరిష్కారం

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నడుమ పొడసూపుతున్న జల వివాదాలను పరిష్కరించాల్సిన కేంద్ర బిజెపి ప్రభుత్వం, తెలుగు రాష్ట్రాల మధ్య మరిన్ని వివాదాలకు ఆజ్యం పోసి తద్వారా ఇరువురినీ తన గుప్పెట్లో పెట్టుకొనేందుకు తహ తహలాడటం అభ్యంతరకరం. రాజ్యాంగం నిర్దేశించిన సమాఖ్య స్ఫూర్తికి విఘాతం. రెండు రాష్ట్రాల పరిధిలోని ప్రాజెక్టులు, ఆయకట్టు, అనుమతులు, డిజైన్లు, ఇతర సాంకేతిక వివరాలు అందజేయాలంటూ తాజాగా జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని కృష్ణా నదీ నిర్వహణ బోర్డు (కెఆర్ఎంబి) ఆంధ్రా, తెలంగాణ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేయడం వెనుక ఇద్దరిపై ఆధిపత్యం వహించాలన్న కేంద్రం వక్ర బుద్ధి కనిపిస్తుంది. రాష్ట్ర విభజన జరిగి పన్నెండేళ్లు దాటిపోయింది. ఈ కాలమంతా కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం విభజన చట్టానికి వీసమెత్తయినా విలువ ఇవ్వలేదు సరికదా తూట్లు పొడిచింది. నదీ జలాల వివాద పరిష్కారానికి కేంద్ర జలశక్తి మంత్రి అధ్యక్షునిగా ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఎపెక్స్ కౌన్సిల్ విభజన చట్టంలో పొందుపర్చబడింది. కాగా పుష్కర కాలంలో ఎపెక్స్ కౌన్సిల్ జరిగినవి రెండే. చివరి సమావేశం 2020 అక్టోబర్లో జరిగింది. మొదటి భేటీకి చంద్రబాబు, రెండవ సమావేశానికి జగన్మోహన్రెడ్డి ఎ.పి తరఫున హాజరు కాగా, రెండు తడవలూ కెసిఆర్ పాల్గొన్నారు. ఎవరి వాదనలు, అభ్యంతరాలు ఏం వినిపించినా సమస్య అయితే పరిష్కారం కాలేదు.కృష్ణా వివాదాలపై ఏర్పాటు చేసిన మొదటి ట్రిబ్యునల్ (బచావత్) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు కేటాయించిన 811 టిఎంసి లలో తాత్కాలిక ప్రాతిపదికన 66:34 నిష్పత్తిలో ఎ.పి కి 512 టిఎంసి, తెలంగాణకు 299 టిఎంసి ల వంతున పరస్పర ఒడంబడిక కుదిరింది. ఎ.పి కి అనుకూలమైన నిర్ణయమని, తమ రాష్ట్రంలో నదీ పరీవాహక ప్రాంతం 70 శాతం ఉందని, కనీసం 50:50 నిష్పత్తిలో నీటిని పంపిణీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేయగా, 66:34 ఫార్ములాను ఎ.పి. ఆమోదించిన నేపథ్యంలో రెండు రాష్ట్రాల మధ్య వివాదాన్ని తన చేతుల్లోకి తీసుకున్న కేంద్ర సర్కార్ 2021 జులైలో కృష్ణా, గోదావరి ప్రాజెక్టులన్నింటి నియంత్రణనూ తన పరిధిలోకి తెచ్చుకుంటూ నోటిఫికేషన్ ఇచ్చి పిట్ట పోరు పిట్ట పోరు పిల్లి తీర్చిన మాదిరి పెద్దరికం చేసింది. కృష్ణా వివాద రెండవ ట్రిబ్యునల్ (బ్రిజేష్ కుమార్) గడువును 2027 జులై వరకు పొడిగించడంతో పాటు, ఉమ్మడి ఎ.పి కేటాయింపులనే ఆంధ్రా, తెలంగాణ మధ్య పున:పంపిణీ చేయాలని, మహారాష్ట్ర, కర్ణాటక కేటాయింపుల జోలికి పోవద్దని విధి, విధానాల్లో నిర్దేశించింది. ఎ.పి, తెలంగాణ రెండూ ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాయి. నాలుగు రాష్ట్రాల మధ్య పున:పంపిణీ కాకుండా, విడిపోయిన రెండు తెలుగు రాష్ట్రాల మధ్య బిజెపి సర్కార్ పంచాయితీ పెట్టి తమాషా చూడటం దారుణం.బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ను 2004లో ఏర్పాటు చేయగా 2013లో అది ఇచ్చిన తుది నివేదికలో ఉమ్మడి ఎ.పి కి అన్యాయం చేసిందన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమైంది. దిగువ రాష్ట్రమైన ఎ.పి కి వరద జలాలపై బచావత్ పూర్తి హక్కులివ్వగా, బ్రిజేష్ కుమార్ వాటిలోనూ ఎగువ రాష్ట్రాలకు వాటా కల్పించారు. నీటి లభ్యతను 75 నుంచి 65కు కుదించారు. అప్పట్లో ఎ.పి సరైన వాదనలు చేయలేదన్న విమర్శలు వచ్చాయి. కాగా బ్రిజేష్ నిర్ణయాలు తమకు నష్టం కలిగిస్తాయని సుప్రీం కోర్టులో ఎ.పి సవాల్ చేసిన కారణంగా ఫైనల్ నోటిఫికేషన్ నిలిచిపోయింది. విభజనానంతరం ఎ.పి, తెలంగాణ మధ్య నెలకొన్న వివాదాన్ని తనకనుకూలంగా మార్చుకున్న మోడీ ప్రభుత్వం తెలుగు రాష్ట్రాల మధ్య కొత్త తంపులకు కారణమైంది. బ్రిజేష్ తీర్పు తమకనుకూలం కనుక త్వరగా నోటిపై చేయాలని కర్ణాటక న్యాయస్థానం తలుపు తట్టింది. బ్రిజేష్ అవార్డు అమల్లోకొస్తే ఆల్మట్టి ఎత్తు పెరుగుతుంది. అందుకు కర్ణాటక నిశ్శబ్దంగా అన్ని ఏర్పాట్లూ చేసుకుంటూ పోతోంది. ఇప్పటికే పలు ప్రాజెక్టులను ఆ రాష్ట్రం చేపట్టింది. మామూలు రోజుల్లోనే దిగువకు నీరు రావడం గగనమవుతోంది. అవన్నీ జరిగితే ఎల్నినో వంటి సంవత్సరాల్లో చుక్క నీరు కిందికి రాదు. భవిష్యత్తు విపత్తుపై రెండు తెలుగు రాష్ట్రాలూ దృష్టి సారించాల్సి ఉంది. తమలో తాము తగవులు పడకుండా రెండు రాష్ట్రాలూ ద్వైపాక్షికంగా సామరస్య పూర్వకంగా సమస్యను తమలో తాము పరిష్కరించుకోవాలి. కాచుక్కూర్చున్న కేంద్రం చేతుల్లో పెట్టకుండా జాగ్రత్త పడాలి. అదే రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల ప్రయోజనాలకు రక్ష.

ప్రపంచ రాజకీయాలు కొత్త మలుపు తిరుగుతున్నాయా?



కవలం 10 రోజులు. నాలుగు ఎన్నికలు. నాలుగు దేశాలు. నాలుగు రకాల రాజకీయ పరిస్థితులు. అయితే ఈ ఎన్నికల ఫలితాల్లో ఏదైనా ఉమ్మడి రాజకీయ సందేశం ఉందా? అక్టోబర్ 25 నుంచి నవంబర్ 4 వరకు కేవలం పది రోజుల్లో బ్రెజిల్, సెర్బియా, ఇజ్రాయిల్, అమెరికాల్లో వెలువడిన ఎన్నికల ఫలితాలు ప్రపంచ రాజకీయాలపై ఎన్నో ప్రశ్నలను లేవనెత్తాయి.బ్రెజిల్లో లూలా మళ్లీ అధికారంలోకి రావడం, సెర్బియాలో విద్యార్థి ఉద్యమం అనూహ్య విజయం సాధించడం, ఇజ్రాయిల్ లో నెతన్యాహు మెజారిటీని కోల్పోవడం, అమెరికాలో ట్రంప్పై డెమోక్రాట్లు భారీ విజయం సాధించడం -- ఇవన్నీ వేర్వేరు సంఘటనలుగా కనిపించవచ్చు. కానీ వీటి మధ్య కొన్ని రాజకీయ సారూప్యతలు ఉన్నాయి.ముఖ్యంగా మితవాద రాజకీయాల భవిష్యత్తు, నిరంకుశ ధోరణులకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య శక్తుల పోరాటం, అధికారంలో ఉన్నవారిపై పెరుగుతున్న ప్రజల అసంతృప్తి వంటి అంశాలు ఈ ఎన్నికల ద్వారా ముందుకొచ్చాయి.బ్రెజిల్: మితవాద రాజకీయాలపై లూలా విజయంబ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డా సిల్వా అక్టోబర్ 25న జరిగిన రెండో విడత ఎన్నికల్లో విజయం సాధించి నాలుగోసారి అధ్యక్ష పదవిని చేపట్టారు. ఆయన ప్రత్యర్థి, మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సనారో కుమారుడు ఫ్లావియో బోల్సనారో.లాటిన్ అమెరికాలో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన బ్రెజిల్లో లూలా విజయం అనేక విధాలుగా ప్రాధాన్యత సంతరించుకుంది. మొదటిది, సామాజిక అసమానతలు, పేదరికం, కార్మికుల హక్కులు, సామాజిక భద్రత వంటి అంశాలు ఇప్పటికీ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయగలవని ఈ ఫలితం నిరూపించింది.రెండవది, బోల్సనారోకు అంతర్జాతీయ మితవాద శక్తుల మద్దతు ఉన్నంత మాత్రాన ఎన్నికల్లో విజయం సాధించడం సాధ్యం కాదు.మూడవది, బ్రిక్స్ కూటమి బలోపేతం, బహుళ ధ్రువ ప్రపంచ వ్యవస్థ, అమెరికా ఆధిపత్యానికి బయట స్వతంత్ర అంతర్జాతీయ విధానాన్ని అనుసరించడం వంటి అంశాల్లో లూలా నాయకత్వం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది.సెర్బియా: విద్యార్థి ఉద్యమంతో అధికార మార్పుసెర్బియా ఎన్నికల ఫలితాలు ఐరోపా రాజకీయాల్లో కీలక పరిణామంగా నిలిచాయి. విద్యార్థి ఉద్యమం మద్దతుతో ఏర్పడిన 'స్టూడెంట్ లిస్ట్' పార్లమెంటు ఎన్నికల్లో 250 స్థానాలకు గాను 140 స్థానాలను గెలుచుకుంది. దీంతో అధ్యక్షుడు అలెగ్జాండర్ వుచిచ్కు ఉన్న సుదీర్ఘ రాజకీయ ఆధిపత్యానికి తెర పడింది. వుచిచ్కు మద్దతు ఇచ్చిన కూటమికి 103 స్థానాలు మాత్రమే లభించాయి. ఈ మార్పునకు దాదాపు రెండేళ్లుగా కొనసాగుతున్న విద్యార్థి ఉద్యమమే ప్రధాన కారణం. అవినీతి, ప్రభుత్వ వైఫల్యాలు, అధికార కేంద్రీకరణ, ప్రజాస్వామ్య సంస్థల స్వతంత్రతకు సంబంధించి విద్యార్థులు ప్రశ్నలు లేవనెత్తుతూ ఉద్యమాన్ని ప్రారంభించారు. క్రమంగా ఈ ఉద్యమానికి విస్తృత ప్రజా మద్దతు లభించింది. సమాజంలోని ఇతర వర్గాల అసంతృప్తితో విద్యార్థుల ఉద్యమం కలిసినప్పుడు, అది ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదగగలదని సెర్బియా అనుభవం చాటిచెప్పింది.ఇజ్రాయిల్: నెతన్యాహు రాజకీయ ఆధిపత్యానికి గట్టి దెబ్బఅక్టోబర్ 27న జరిగిన ఇజ్రాయిల్ పార్లమెంటు ఎన్నికల్లో ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు నేతృత్వంలోని కూటమి మెజారిటీని కోల్పోయింది. మొత్తం 120 స్థానాలున్న పార్లమెంటులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 61 స్థానాలు అవసరం. తుది ఫలితాల ప్రకారం నెతన్యాహు కూటమికి 53 స్థానాలు మాత్రమే వచ్చాయి.గాడీ ఐసెన్ కోట్ నేతృత్వంలోని ప్రతిపక్ష కూటమికి 48 స్థానాలు లభించాయి. మరోవైపు, అరబ్ నాయకత్వంలోని రెండు రాజకీయ శక్తులకు కలిపి 19 స్థానాలు వచ్చాయి. దీంతో ఏ ఒక్క కూటమికీ ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజారిటీ లభించలేదు. 2023 అక్టోబర్ 7న హమాస్ జరిపిన దాడి, గాజాలో సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న యుద్ధం, సైనిక, భద్రతా వైఫల్యాలు, పాలస్తీనా సమస్య, ఇజ్రాయిల్ లోని అంతర్గత రాజకీయ విభేదాలు ఈ ఎన్నికలను ప్రభావితం చేశాయి. భద్రతా వైఫల్యాలపై విచారణ జరపాలని, ప్రభుత్వ విధానాలను మార్చాలని నెతన్యాహు వ్యతిరేకులు డిమాండ్ చేశారు.అరబ్ పార్టీలకు లభించిన 19 స్థానాలు ఈ ఎన్నికల్లో కీలకంగా మారాయి. అవి నెతన్యాహుకు వ్యతిరేకంగా ఐసెన్ కోట్ వర్గానికి మద్దతిస్తున్నాయి. తద్వారా భవిష్యత్తులో ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషిస్తున్నాయి.పార్లమెంటు సభ్యులతో చర్చల అనంతరం ప్రధానమంత్రి పదవికి ఐసెన్ కోట్ కు 67 మంది మద్దతు ప్రకటించగా, నెతన్యాహుకు 46 మంది మాత్రమే మద్దతు తెలిపారు. నిబంధనల ప్రకారం ఐసెన్ కోట్ కు ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి మొదట 28 రోజుల గడువు ఉంటుంది. అవసరమైతే మరో 14 రోజులు పొడిగించవచ్చు. పచ్చి మితవాద నాయకుడైన నెతన్యాహు తిరిగి అధికారంలోకి రావడం దాదాపు అసాధ్యంగా కనిపిస్తోంది.అమెరికా: ట్రంప్నకు వ్యతిరేకంగా డెమోక్రాట్ల భారీ విజయంఈ నాలుగు ఎన్నికల్లో నవంబర్ 3న జరిగిన అమెరికా మధ్యంతర ఎన్నికలు అంతర్జాతీయ రాజకీయాల పరంగా ప్రత్యేక ప్రాధాన్యత కలిగినవి. ఇవి అధ్యక్ష ఎన్నికలు కానప్పటికీ, డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన మధ్య కాలంలో జరిగిన ఎన్నికలు కావడంతో ఆయన ప్రభుత్వ విధానాలపై ప్రజాభిప్రాయానికి పరీక్షగా మారాయి.ఈ ఎన్నికల్లో డెమోక్రాట్లు ప్రతినిధుల సభలోనే కాకుండా సెనేట్ లోనూ మెజారిటీ సాధించారు. అంటే కాంగ్రెస్లోని రెండు సభలపైనా రిపబ్లికన్ల ఆధిపత్యం ముగిసి, డెమోక్రాట్ల చేతుల్లోకి అధికారం వెళ్లింది.రిపబ్లికన్లకు బలమైన పట్టున్న ప్రాంతాల్లోనూ డెమోక్రాట్లు విజయాలు సాధించడం విశేషం. కాన్సాస్, టెక్సాస్, దక్షిణ కరోలినా, ఒహియో వంటి రాష్ట్రాల్లో గణనీయమైన విజయాలు నమోదు చేశారు. దాదాపు ఒక శతాబ్దం తర్వాత కాన్సాస్లో డెమోక్రాట్లు ఒక సెనేట్ స్థానాన్ని గెలుచుకున్నారు. టెక్సాస్లోనూ సెనేట్ స్థానంతో పాటు గవర్నర్ పదవిని కైవసం చేసుకున్నారు.ట్రంప్ విధానాలపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతుండటం ఈ ఫలితాలకు కారణం. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, ఆర్థిక అనిశ్చితి, ఇరాన్తో యుద్ధం, ప్రభుత్వ నిర్వహణలో వివాదాలు, అవినీతి ఆరోపణలు ఎన్నికలకు ముందే ప్రజల్లో అసహనాన్ని పెంచాయి. ఎన్నికల అనంతరం నిర్వహించిన సర్వేల్లో దాదాపు నగం మంది ఓటర్లు అధ్యక్షుడి విధానాలను వ్యతిరేకించేందుకే తాము ఓటు వేసినట్లు చెప్పారు.కాంగ్రెస్లోని రెండు సభలపై డెమోక్రాట్లకు ఆధిపత్యం లభించడంతో...ట్రంప్ ప్రభుత్వం చట్టాలు చేయడం, ఉన్నత పదవులకు నియామకాలు చేపట్టడం, వివిధ విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడంపై పరిమితులు ఏర్పడతాయి. అంతేకాకుండా ప్రభుత్వ పనితీరుపై విచారణ జరిపే అవకాశం డెమోక్రాట్ల కు లభిస్తుంది. అందువల్ల ఈ ఫలితం డెమోక్రాట్లకు కేవలం ఎన్నికల విజయమే కాదు. ట్రంప్ రాజకీయ అధికారానికి గట్టి ఎదురుదెబ్బ.నాలుగు ఎన్నికలు నేర్పుతున్న పాఠాలుఈ నాలుగు దేశాల రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిస్థితులు ఒకదా నికొకటి భిన్నంగా ఉన్నాయి. అయి నప్పటికీ, ఈ ఎన్నికల ఫలితాలను పరిశీలి స్తే కొన్ని ముఖ్యమైన రాజకీ య ధోరణులు కనిపిస్తా యి. జాతీయవాదం, వలసదారుల వ్యతిరేకత, మతపరమైన సమర్థనలు, బలమైన నాయకుడనే ప్రచారం, ప్రజలను ఆకర్షించే నినాదాల ఆధారంగా అనేక దేశాల్లో మిత వాద శక్తులు అధికారంలోకి వచ్చాయి. అయితే బ్రెజిల్, సెర్బియా, అమెరికా ఎన్నికల ఫలితాలు ఈ రాజకీయ ధోరణిని ఓడించడం సాధ్యమేనని నిరూపించాయి.సుదీర్ఘ కాలంగా అధికారంలో ఉన్న నాయకత్వం, అధికార కేంద్రీకరణ, భిన్నాభిప్రాయాలను నహించని ధోరణులకు వ్యతిరేకంగా ప్రజలు సంఘటితమైనప్పుడు ఎన్నికల ద్వారా రాజకీయ మార్పు సాధ్యమవుతుందని ఈ ఫలితా లు చూపించాయి.ప్రజాస్వామ్యం అం టే ఐదేళ్లకోసారి ఓటు వేయడం మాత్రమే కాదు. భావప్రకటనా స్వేచ్ఛ, న్యాయ వ్యవస్థ స్వతంత్రత, పత్రికా స్వేచ్ఛ, ప్రతిపక్ష అభిప్రాయాలకు గౌరవం, ప్రభుత్వంలోని ప్రతి వ్యవస్థ జవాబుదారీతనం కూడా ప్రజాస్వామ్యంలో అంతర్భాగాలే. విద్యార్థి ఉద్యమాలు విస్తృత పౌర సమాజంతో కలిసినప్పుడు, అవి ఇప్పటికే ఉన్న రాజకీయ శక్తులకు ప్రత్యామ్నాయంగా ఎదగగలవు. సెర్బియా ఎన్నికలు ఈ అంశాన్ని అంతర్జాతీయ చర్చలోకి తీసు కొచ్చాయి.మరోవైపు ఆర్థిక అసంతృప్తి, సామాజిక అసమానతలు కూడా ఎన్నికల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయి. బ్రెజిల్, అమెరికా ఎన్నికల్లో నిత్యావసర వస్తువుల ధరలు, ఉపాధి, వేతనాలు, సామాజిక భద్రత, సంపదలో అసమాన పంపిణీ వంటి అంశాలు ప్రజల రాజకీయ నిర్ణయాలను ప్రభావితం చేశాయి.కేవలం కుల, మత, జాతీయవాద భావాలను రెచ్చగొట్టడం ద్వారా దీర్ఘకాలం ప్రజల మద్దతును నిలుపుకోవడం సాధ్యం కాదని ఈ పరిణామాలు సూచిస్తున్నాయి. మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే, అంతర్జాతీయ మితవాద రాజకీయ శక్తుల మధ్య పరస్పర సహకారం, మద్దతు ఉన్నప్పటికీ ఈ నాలుగు దేశాల్లోనూ వాటికి ఎదురుదెబ్బలు తగలడం.ఈ మార్పులు ఎంతకాలం కొనసాగుతాయన్నది ఎన్నికల్లో విజయం సాధించిన శక్తులు ప్రజల ఆకాంక్షలను ఎంతవరకు నెరవేరు స్తాయన్న దానిపై ఆధారపడి ఉంటుంది. అ యితే ఒక విషయం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు కేవలం బలమైన నాయకత్వం గురించిన హామీల కోసం ఎదురుచూడటం లేదు. ఆర్థిక భద్రత, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య హక్కులు, ప్రభుత్వ జవాబుదారీతనాన్ని కోరుకు ంటున్నా రు.మితవాద రాజకీయాలకు ప్రత్యామ్నాయం కోసం...!ఇది వామపక్షాలకు కూడా ఒక ముఖ్యమైన పాఠం. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయ ం, శ్రామిక ప్రజల హక్కుల చుట్టూ విస్తృ తమైన ఐక్యతను నిర్మించకపోతే మితవా ద శక్తులకు వ్యతిరేకంగా వచ్చే ఎన్నికల విజ యాలు శాశ్వత రాజకీయ ప్ర త్యామ్నా యంగా మారవు. ఇప్పుడు అవ సరమైం ది కేవలం ఎన్నికల్లో గెలవడం మాత్రమే కాదు. ప్రజల జీవితాల్లో నిజమైన మా ర్పు తీసుకురాగల ప్రత్యామ్నాయ రాజకీయాలను నిర్మించడం.

'న్యుమోనియా' జాగ్రత్తలు

న్యుమోనియా నివారించదగిన అంటు వ్యాధి. అయినప్పటికీ అధిక ప్రాణాలను తీస్తున్న వ్యాధుల్లో న్యుమోనియా ప్రధానమైనదని తేలింది. న్యుమోనియా వ్యాధి ఐదేళ్ల లోపు పిల్లలకు, వృద్ధులకు ఎక్కువగా వస్తుంది. టీకాలు వేయించుకోని వారు, పోషకాహార లోపాలు, ఇంట్లో వంటచెరుకు వాడే వారు, కలుషిత గాలి పీల్చే పెద్దలు, పొగ తాగే అలవాటున్న వారు అధికంగా న్యుమోనియా బారినపడే ప్రమాదం ఉంటుంది. వ్యాధిగ్రస్థులు తుమ్మడం, దగ్గడం, ముక్కు చీదడం లాంటి సందర్భాల్లో మరొకరికి సంక్రమిస్తుందని తెలుసుకోవాలి. న్యుమోనియాను తొలి దశలో గుర్తించడం, చికిత్స తీసుకోవడం, నివారణ మార్గాలను తెలుసుకోవడం లాంటి అంశాలను గుర్తుంచుకోవాలి. ?టీకాలు వేయించడం, పోషకాహారం అందించడం, గాలి కాలుష్యాన్ని తగ్గించడం వల్ల న్యుమోనియా వ్యాధి తీవ్రత తగ్గుతుంది. భౌతిక దూరాలు పాటించడం, మాస్కులు ధరించడం, కండువా కప్పుకోవడం, వ్యక్తిగత పరిశు



బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మి వేయకుండా ఉండడం, దగ్గినపుడు తుమ్మినపుడు భ్రత పాటించడం లాంటి పలు జాగ్రత్తలు న్యుమోనియా కేసులను తగ్గిస్తాయి.

పంచారామాలకు ప్రత్యేక బస్సులు


భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ జంగయ్య



భద్రాచలం నవంబర్ 12 నిర్భయ వార్త ప్రజలది. భద్రాచలం ఆర్ టి సి డిపో నుండి ప్రతి సంవత్సరం మాదిరి గానే ఈసంవత్సరం కూడా కార్తీక మాసంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన అమరావతి, భీమవరం, ద్రాక్షారామం, పాలకొల్లు, సామర్లకోట పంచారామ దర్శనం కోసం కొత్త సూపర్ లగ్జరీ బస్సులను నడుపుతున్నట్లు భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ జంగయ్య గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి బస్సు ఆదివారం రాత్రి 20.00 గంటలకు బయలుదేరి కార్తీక సోమవారం రోజున అయిదు పుణ్యక్షేత్రాలను దర్శింప చేసి మంగళవారం ఉదయం 4.00 గంటలకు భద్రాచలం చేరుకుంటుందని ఆయన అన్నారు. టికెట్ వెల పెద్దలకు 2150/- రూపాయలు, పిల్లలకు 1100/- రూపాయలు, అలాగే అన్నవరం వెళ్ళు భక్తులకు కూడా ప్రతీ ఆదివారం రాత్రి 21.00 గంటలకు బస్సు బయలుదేరుతుందని, అన్నవరం నకు ఛార్జ్ ఒకవైపు 500/- రూపాయలు మాత్రమేనని ఆయన అన్నారు. శబరిమల యాత్రకు వెళ్ళు అయ్యప్ప స్వాముల కొరకు కొత్త సూపర్ లగ్జరీ బస్సు లను అద్దెకు ఇవ్వబడునని, ఇట్టి శబరిమల యాత్రకు వెళ్ళు బస్సు లో గురుస్వామి కి ఉచిత ప్రయాణం కలదని, ఇద్దరు మణికంఠ స్వాములకు, ఇద్దరు వంట వారికి సామానులను చూసుకొనుటకు ఒక మనిషికి సీట్ లేకుండా ఉచిత ప్రయాణం ఇవ్వబడునని,40 మంది ప్రయాణికులు బ్యాచ్ గా ఉంటే విజ్ఞాన విహార యాత్రలకు మీరు కోరిన చోటికి బస్సులు ఇవ్వబడుందని ఆయన అన్నారు. ఇట్టి సదా అవకాశాన్ని భక్తులందరు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.



కారేపల్లి నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



కారేపల్లి నవంబర్ 12 నిర్భయవార్త రిపోర్టర్.కారేపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వి. రమేష్‌ను ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సైకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొని నూతన ఎస్సైతో పరిచయం చేసుకున్నారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల ఎంఆర్పీఎస్ అధ్యక్షులు కాంపాటి రవి, సీనియర్ నాయకులు ఆదేర్ల అంజయ్య, మాజీ ఎంఆర్పీఎస్ నాయకులు కేశగాని బాలకృష్ణ, జిల్లా నాయకులు ఆదేర్ల రామారావు, మాజీ మండల అధ్యక్షులు నాగేంద్రబాబు, ఎంఎస్పి నాయకులు కాప ప్రసాద్, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు నాగేందర్, గ్రామ శాఖ నాయకులు ఆదేర్ల నాగార్జున, చింతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీతారామ ప్రాజెక్టు నీళ్లు సింగరేణికి అందించాలి

రైతుల సమస్యలపై బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా.



కారేపల్లి, నవంబర్ 12 నిర్భయవార్త రిపోర్టర్. సీతారామ ప్రాజెక్టు నీటిని సింగరేణి మండలానికి కూడా సమకూర్చాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు, రైతులు నిరసన కార్యక్రమం చేపట్టారు. కారేపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ నందు బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించే విషయంలో సింగరేణి మండల రైతులకు కూడా ప్రాధాన్యత కల్పించాలని కోరారు. మండలంలోని రైతులకు సాగునీటి సౌకర్యం కల్పిస్తే వ్యవసాయ రంగానికి ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. సింగరేణి మండలానికి సీతారామ ప్రాజెక్టు నీటిని మళ్లించేలా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఆఫీస్ ఇన్చార్జి కి వినతిపత్రం అందించారు.ఈ ధర్నా కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మేకల మల్లేష్ యాదవ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు బిచ్చ నాయక్, జిల్లా నాయకులు రాంప్రసాద్, రామ్మూర్తి, నారాయణ, సుజాత, మండల నాయకులు మాన్సింగ్, వినోద్, సురేష్, ప్రసాద్, నరేష్ తదితరులతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని సీతారామ ప్రాజెక్టు నీటిని సింగరేణి మండలానికి అందించాలని వారు డిమాండ్ చేశారు.

కర్రెగుట్టల భూములకు ఆదివాసీలకు పట్టాలు ఇవ్వాలి

ఎల్‌టీఆర్, పెసా చట్టాలను అమలు చేయాలి ఏఎన్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కంతి విజయ్



ములుగు నవంబర్ 12 (నీర్భయ వార్త జిల్లా ప్రతినిధి) వెంకటాపురం ఏజెన్సీ ప్రాంతాల్లో శతాబ్దాలుగా ఆదివాసీలు సాగు చేసుకుంటూ జీవిస్తున్న భూములకు ప్రభుత్వం తక్షణమే పట్టాలు మంజూరు చేయాలని ఆదివాసీ నవనిర్మాణ సేన (ఏఎన్ఎస్) ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు కంతి విజయ్ డిమాండ్ చేశారు. ఆదివాసీల హక్కులు, చట్టాలను పాలకులు విస్మరిస్తున్నారని ఆయన ఆరోపించారు.గురువారం వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ రోడ్లు, భవనాల శాఖ విశ్రాంతి భవనంలో నిర్వహించిన ఏఎన్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డోలి, జెల్లా, చెలిమల, తడపల, పామునూరు, ముకునూరు తదితర గ్రామాల్లో ఆదివాసీలు తరతరాలుగా నివసిస్తూ భూములను సాగు చేసుకుంటున్నారని తెలిపారు. అటువంటి భూములను ఎలాంటి సమగ్ర విచారణ లేకుండా ఆన్‌లైన్ భూ రికార్డుల నుంచి తొలగించడం ఆదివాసీల జీవనాధారాన్ని దెబ్బతీయడమేనని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం అమలులో ఉన్న ఎల్‌టీఆర్, పెసా చట్టాల నిబంధనలను ఉల్లంఘిస్తూ ఆదివాసీల పట్టా భూములను ఆన్‌లైన్ నుంచి తొలగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వందల ఏళ్లుగా సాగులో ఉన్న భూములకు చట్టబద్ధమైన గుర్తింపు కల్పించాల్సిన ప్రభుత్వం, వాటిని రికార్డుల నుంచి తొలగించడం ద్వారా ఆదివాసీలను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు.ప్రభుత్వ భూముల్లో అక్రమంగా ఉంటున్న గిరిజనేతరులపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఎల్‌టీఆర్ చట్టాన్ని ఉల్లంఘించిన గిరిజనేతరులకు రక్షణ కల్పిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. మరోవైపు గిరిజన గ్రామాలను నిబంధనలకు విరుద్ధంగా డిసైజ్డ్ గ్రామాలుగా ప్రకటించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు.కర్రెగుట్టల పరిధిలోని ఆదివాసీల సాగు భూములను గుర్తించి, సమగ్ర సర్వే నిర్వహించి అర్హులైన గిరిజనులకు పట్టాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆన్‌లైన్ భూ రికార్డుల నుంచి తొలగించిన ఆదివాసీల భూములను తిరిగి నమోదు చేయడంతోపాటు, ఏజెన్సీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఏఎన్ఎస్ మండల అధ్యక్షుడు వాసం నారాయణ, మడకం ప్రకాష్, నక్క నారాయణ తదితరులు.

పటిష్టమైన దర్యాప్తు, సాక్ష్యాధారాలతో నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి : పోలీస్ కమిషనర్.



ఖమ్మం నవంబర్ 12 నిర్భయవార్త రిపోర్టర్. పటిష్టమైన దర్యాప్తు, సాక్ష్యాధారాల సమర్పణతో నిందితులకు న్యాయస్థానంలో శిక్ష పడేలా కృషి చేయాలని, తద్వారా బాధితులకు సత్వర, సముచిత న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో గురువారం జరిగిన నేర సమీక్షా సమావేశం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...కేసుల ట్రయల్ ప్రక్రియలో పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలని, విచారణ సమయంలో తలెత్తే లోపాలు, పొరపాట్లను గుర్తించి సరిదిద్దుకోవాలని సూచించారు.కేసులకు సంబంధించిన ఆధారాలు, సాక్ష్యాధారాలు ఈ-సాక్ష్య యాప్‌లో నిబంధనల ప్రకారం నమోదు చేసి, దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలి. నిర్ణీత గడువులో నాణ్యమైన ఛార్జ్‌షీట్లు న్యాయస్థానాల్లో దాఖలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలి చెప్పారు.రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు అత్యంత కీలకమైన వైద్యం అందించి ప్రాణాలు రక్షించడంతో పాటు బాధిత కుటుంబంపై చికిత్స ఖర్చుల భారం తగ్గించేందుకు అమలవుతున్న పీఎం రహత్ పథకం ద్వారా ప్రభుత్వం గరిష్టంగా రూ.1.50 లక్షల వరకు నగదు రహిత వైద్య చికిత్స అందిస్తు విషయాన్ని ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.అదేవిదంగా గంజాయి వినియోగదారులను పట్టుకున్న సందర్భాల్లో కేవలం వినియోగదారులకే పరిమితం కాకుండా, వారికి గంజాయి సరఫరా చేసిన వ్యక్తుల వివరాలను లోతుగా విచారించాలని, గంజాయి సరఫరా వెనుక ఉన్న ప్రధాన వ్యక్తులు, సరఫరా నెట్‌వర్క్, అనలు మూలాలను గుర్తించి, మూలాల నుంచే గంజాయి అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టేలా సమగ్ర దర్యాప్తు చేపట్టాలని, నిందితులందరిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి తెలంగాణలోకి జరిగే అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని,సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ, అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పదేపదే నేరాలకు పాల్పడుతున్న నేరస్థులను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి. వారి కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తూ, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సెకండ్‌హ్యాండ్ వాహనాల విక్రయదారుల వద్ద ఉన్న వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు, యాజమాన్య బదిలీ పత్రాలు, ఇతర ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి. సరైన పత్రాలు లేని వాహనాల విక్రయాలు జరగకుండా ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్ అధికారులు ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి. క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపడుతూ అమలు తీరును సమీక్షించాలన్నారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతిరెడ్డి, శ్రీనివాసులు, సాంబరాజు, నరసింహారావు, సర్వర్, సత్యనారాయణ, సిఐ లు పాల్గొన్నారు.

విద్యార్థుల చదువులకు సహకరించడం సంతోషకరం వనవాసీ జిల్లా కార్యదర్శి కోరం



చర్ల, నవంబర్ 12 నిర్భయ వార్త ప్రతినిధి. గుంటూరు కు చెందిన నల్లూరి ఉదయలక్ష్మి కుటుంబం విద్యార్థుల చదువులకు సహకరించడం సంతోషకరమని వనవాసీ కళ్యాణ పరిషత్ భద్రాద్రి జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ అన్నారు. ఉదయలక్ష్మి భర్త నల్లూరి సుబ్బారావు వర్ధంతి సందర్భంగా వారి కుమారులు బాబ్జి, నాగార్జున లు వనవాసీ కొమరం భీం, శబరి బాలికా విద్యార్థి నిలయంకు 50 కేజీల బియ్యం, విద్యార్థులకు ఒక పూట భోజనం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సూర్యనారాయణ మాట్లాడారు. ఉదయలక్ష్మి కుటుంబం మొదటి నుండి సేవాభావం కలిగి ఉండటం హర్షనీయమని పేర్కొన్నారు. ప్రతి ఏటా కొమరం భీం విద్యార్థి నిలయంకు వితరణ అందిస్తూ మానవత్వం చాటుకుంటున్నారని అన్నారు. నిలయ కమిటీ సభ్యురాలు పోలిన రమాదేవి తమ పిన్నిగారయిన ఉదయలక్ష్మి ద్వారా వితరణలను అందించడం అభినందనీయని ప్రశంసించారు. విద్యార్థులు ఇటువంటి అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగి తమనుతాము తీర్చిదిద్దుకోవాలని అన్నారు. పట్టుదలతో చదివి జీవితంలో స్థిరపడటం ద్వారా తల్లిదండ్రులతో పాటు గురువుల కలలను సాకారం చేయాలని హితవుపలికారు. కార్యక్రమంలో వనవాసీ ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత, జిల్లా సంఘటనా కార్యదర్శి కోరెం రామారావు, కొమరం భీం నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, శబరి బాలికా నిలయ కార్యదర్శి బండా స్వరూప రాణి, సహ కార్యదర్శి బుటారి సుజాత, కమిటీ సభ్యురాలు పోలిన రమాదేవి, సున్నం రాజేష్, ప్రముఖ్ లు సంతోష్, వరలక్ష్మి, ముఖేష్ పాల్గొన్నారు.



లక్ష విల్లంబులతో బరాబర్‌గా హైదరాబాద్ రాజధానికి చేరుకుంటాం

ఆదివాసీ హక్కుల సాధన కోసం తుడుం దెబ్బ సమరశంఖం.





చర్ల నవంబర్ 12 నిర్భయ వార్త ప్రతినిధి. డిసెంబర్ 9న హైదరాబాద్ రాజధానిలో ఆదివాసీ హక్కుల సాధన కోసం ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ, నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తుడుం దెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ ఆధ్వర్యంలో చర్ల మండల కేంద్రంలోని తుడుం దెబ్బ కార్యాలయం ఎదుట ఆదివాసీ యుద్ధవీరుడు కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఛలో హైదరాబాద్ డిసెంబర్ 9 కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి కాపుల నాగరాజు, తుడుం దెబ్బ సీనియర్ నాయకులు తాటి రామకృష్ణ, చర్ల మండల అధ్యక్షుడు పూనెం రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ మాట్లాడుతూ అక్రమంగా ఎస్టీ జాబితాలో చేరిన వలస లంబాడీల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 9న తుడుం దెబ్బ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆదివాసీల భారీ బహిరంగ సభకు అనుమతులు ఎలా ఇస్తారంటూ సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడి చేస్తామని లంబాడీ నాయకులు హెచ్చరికలు చేయడం సరికాదన్నారు. ఆదిమ ఆదివాసీ తెగలను కించపరిచే విధంగా, అణచివేసే విధంగా మాట్లాడటం మానుకోవాలని హితవు పలికారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా డిసెంబర్ 9న లక్షలాది విల్లంబులతో హైదరాబాద్‌కు బరాబర్‌గా చేరుకుంటామని, ఆదివాసీల హక్కుల విషయంలో తాడోపేడో తేల్చుకుంటామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీల పక్షాన ఉందా? లేక ఇతరుల పక్షాన ఉందా? అనేది నిజనిర్ధారణ ద్వారా తేలాల్సిన అవసరం ఉందని అన్నారు.

అటవీ అధికారుల దాడులపై ఆగ్రహం

ఏజెన్సీ ప్రాంతాల్లో అటవీ అధికారుల దాడులు రోజురోజుకూ పెరుగుతున్నాయని, ఐదవ షెడ్యూల్ పరిధిలో ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడాల్సిన అధికారులు ఇష్టానుసారంగా ఆదివాసులపై అక్రమ కేసులు నమోదు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఆదివాసీలపై జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలను అరికట్టేందుకు తుడుం దెబ్బ నిరంతరం పోరాడుతుందని, ఆదివాసీ జాతికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

గోదావరి జలాలు ఆదివాసీ గూడాలకు అందని దుస్థితి

గోదావరి నదిపై నిర్మించిన ప్రాజెక్టుల ద్వారా సుమారు 82.5 లక్షల ఎకరాల వైదాన ప్రాంతాలకు సాగునీరు తరలిస్తూ మూడు పంటలకు నీరు అందిస్తున్నారని, కానీ గోదావరి నది ఒడ్డున ఉన్న ఆదివాసీ గూడాలకు మాత్రం తాగునీరు కూడా అందని దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి ఇసుకను లక్షల టన్నుల కొద్దీ తరలించుకుపోతున్నప్పటికీ, ఆదివాసీలు తమ అవసరాల కోసం ఒక ట్రాక్టర్ ఇసుక తీసుకెళ్లాలన్నా అనేక ఆంక్షలు విధిస్తున్నారని మండిపడ్డారు.

అలాగే వేలాది మెగావాట్ల విద్యుత్ ఆదివాసీ ప్రాంతాల నుంచి వైదాన ప్రాంతాలకు తరలిపోతున్నప్పటికీ, 79 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో నేటికీ అనేక ఆదివాసీ గూడాలకు విద్యుత్, రహదారి సౌకర్యాలు లేకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.

ఆదివాసీలకు ఉద్యోగ నియామకాల్లో న్యాయం చేయాలి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐటీడీఏల ద్వారా ఏజెన్సీ డీఎస్సీ విధానం అమలులో ఉండేదని, ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక అవసరాలకు అనుగుణంగా బదిలీలు, పదోన్నతులు జరిగేవని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రూల్ ఆఫ్ రిజర్వేషన్ విధానం కారణంగా ఆదివాసీలకు దక్కాల్సిన ఉద్యోగ అవకాశాలు తగ్గిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ఐటీడీఏ పరిధిలోని 29 శాఖల్లో ఆదివాసీలకు న్యాయంగా దక్కాల్సిన ఉద్యోగ అవకాశాలను కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ నిరుద్యోగులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం తక్షణమే సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనివక్షంలో తుడుం దెబ్బ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోచర్ల మండల అధ్యక్షుడు పూనెం రవికిరణ్, ప్రధాన కార్యదర్శి కోరం భిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ కలం శ్రీనివాస్, మండల ఆర్గనైజేషన్ సెక్రటరీ మోడెం సాగర్, సహాయ కార్యదర్శి తాటి శ్రీను, మండల కార్యదర్శి అలెం కిషోర్, పూనెం రాంబాబు, సీతారాములు, సంతోష్, మడప అనిల్, సోషల్ మీడియా ప్రతినిధి ఇరుప అరుణ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి కాంగ్రెస్‌లో పార్టీ బలోపేతానికి జేఏసీ కార్యాచరణ

ఐక్యతతో ముందుకు సాగాలని సీనియర్ నాయకుల నిర్ణయం..

ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు



కూకట్‌పల్లి నవంబర్ 12 నిర్భయవార్త జిల్లా ప్రతినిధి: కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ జేఏసీ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం పెంపొందిస్తూ ఐక్యంగా ముందుకు సాగాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలతో పాటు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు నిర్ణయించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అట్టడుగు వర్గాలకు చేరేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారంలోకి రావడంతో పాటు, కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని నాయకులు ఆకాంక్షించారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో పార్టీ శ్రేణులందరినీ సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీ చేసిన సంజీవరావు, సీనియర్ నాయకులు సీహెచ్ కొండల్ రెడ్డి, కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేసిన విట్టల్ రెడ్డి, అబ్దుల్ బాకీ, మాజీ డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్‌పుత్, రాజశేఖర్ రెడ్డి, సుంకన్న, గోవింద్ గౌడ్, ఎస్సీ సెల్ నాయకుడు రాము, మైనారిటీ సెల్ నాయకుడు చోటా మొయిజ్, షేక్, నాగేశ్వరరావు, నరేష్, వెంకటేష్ యాదవ్, మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

చౌక ధరల దుకాణంలో తనిఖీ - గత 3 నెలల సన్న బియ్యం స్టాక్‌లో 76.76 క్వింటాళ్ల కొరత

డీలర్‌పై 6A కేసు నమోదు... జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్



ఖమ్మం, నవంబర్ 12 నిర్భయవార్త రిపోర్టర్. సాధారణ తనిఖీలలో భాగంగా, జిల్లాలోని కామేపల్లి మండలం, గరిడేపల్లి గ్రామంలోని చౌక ధరల దుకాణం నెం. 2223009 ను జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్ తమ సిబ్బందితో కలిసి గురువారం తనిఖీ చేశారు . తనిఖీ సమయంలో చౌక దుకాణంలోని స్టాక్ రికార్డులను, భౌతికంగా ఉన్న నిల్వలతో సరిపోల్చి చూడగా, గత మూడు నెలల సన్న బియ్యం స్టాక్‌కు సంబంధించి ఉండవలసిన 76.76 క్వింటాళ్ల బియ్యం నిల్వలు తక్కువగా ఉన్నట్లు గుర్తించినట్లు పౌరసరఫరాల అధికారి తెలిపారు.పేద ప్రజలకు అందవలసిన సన్న బియ్యంను అక్రమంగా అమ్ముకున్న సదరు డీలర్‌పై శాఖపరంగాను, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని అన్నారు. ?ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని, లబ్ధిదారులకు అందాల్సిన సరుకులు సక్రమంగా పంపిణీ అయ్యేలా తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పౌరసరఫరాల అధికారి హెచ్చరించారు.

జవహర్‌నగర్‌లో రూ.36 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



జవహర్‌నగర్ నవంబర్ 12 నిర్భయవార్త జిల్లా ప్రతినిధి: డివిజన్ పరిధిలోని గాంధీనగర్ కాలనీలో రూ.36 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, జవహర్‌నగర్ మాజీ మేయర్, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ ప్రారంభించారు. కాలనీ అధ్యక్షుడు నాయకం భాస్కర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అంబేద్కర్‌నగర్‌లో నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో నాయకులు పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక





సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. కాలనీల్లో రోడ్లు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహులు యాదవ్, చంద్రపురి కాలనీ డివిజన్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి సదానందు, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు బల్లి శ్రీనివాస్, సత్యం వంశరాజ్, రాష్ట్ర మహిళా నాయకురాలు అనంతలక్ష్మి, రాష్ట్ర నాయకుడు గడ్డం శ్రీనివాస్, జవహర్‌నగర్ మాజీ కార్పొరేటర్లు కుతాడి సాయికుమార్, సంగారెడ్డి మనోధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మాట్ల వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి డి.ఎస్.ఎస్. వెంకటేశ్వర్లు, కోశాధికారి పొలాస కిరణ్ కుమార్, చంద్రపురి కాలనీ డివిజన్ ప్రధాన కార్యదర్శి బూడిద వెంకటేష్, కోశాధికారి నంగునూరు అశోక్ కుమార్ గుప్తా, మైనారిటీ సెల్ అధ్యక్షుడు రఫిక్ కాలేశా, విజయరాయి, అబ్బగౌని రాజు యాదవ్, ఆరకల అనిల్ కుమార్, రమేష్, సోమేశ్ చారి, గండి సునీత, చింత విజయ, జూలేక అరుణ, జాన్ ఆనంద్, వెంకటేష్ వంశరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగ బోరుకు మరమ్మతులు.. మళ్లీ అందుబాటులోకి నీటి వసతి

నీటి కొరత నివారణకు ముందస్తు చర్యలు



కారేవల్లి నవంబర్ 12 నిర్భయవార్త రిపోర్టర్. వేసవి కాలంలో నీటి కొరతతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఎన్నో ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్న బోరుకు మరమ్మతులు చేపట్టి తిరిగి వినియోగంలోకి తీసుకొచ్చారు. డోర్నకల్ బైపాస్ రోడ్డులోని రైస్ మిల్లు సమీపంలో గత కొన్నేళ్లుగా వాడుకలో లేకుండా ఉన్న బోరును గుర్తించిన సర్పంచ్ టోనీ, పాలకవర్గం మరమ్మతులు చేయించారు. దీంతో ఇన్నాళ్లుగా నిరుపయోగంగా ఉన్న బోరు తిరిగి అందుబాటులోకి రావడంతో నీటి వనతి కల్పించినట్లయింది. ప్రస్తుతం నీటి కొరత ఏర్పడే పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అందుబాటులో ఉన్న నీటి వనరులను సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ చర్య చేపట్టినట్లు తెలిపారు.



ప్రజలకు సమస్యలు ఎదురైన తర్వాత స్పందించడమే కాకుండా, ముందుగానే అవసరమైన చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రజలకు తాగునీటితో పాటు ఇతర అవసరాలకు నీటి ఇబ్బందులు కలగకుండా అందుబాటులో ఉన్న నీటి వనరులను పునరుద్ధరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెద్దమ్మ భాగ్యలక్ష్మి, 6వార్డు సభ్యులు ఆదేర్ల అంజయ్య, పంచాయతీ కార్యదర్శి నెహ్రూ పాల్గొన్నారు.

కౌకూర్‌లో రూ.90 లక్షలతో డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

మైనంపల్లి హనుమంతరావు సహకారంతో దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం.. తుడిమెళ్ల మల్లికార్జున్





కౌకూర్ నవంబర్ 12 నిర్భయవార్త జిల్లా ప్రతినిధి: కౌకూర్ ప్రాంతంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి మరో ముందడుగు పడింది. మైనంపల్లి హనుమంతరావు సహకారం, చొరవతో కౌకూర్ భజన మందిరం సమీపంలోని కింది బస్తీ నుంచి ప్రధాన రోడ్డుపై ఉన్న హనుమాన్ మందిరం వరకు బాక్స్ డ్రెయిన్‌కు అనుసంధానంగా రూ.90 లక్షల వ్యయంతో 1000 ఎంఎం డయా స్టార్మ్ వాటర్ డ్రైనేజీ పైప్‌లైన్, సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ పనులు పూర్తయితే వర్షాకాలంలో నీరు నిలిచే సమస్యతో పాటు దెబ్బతిన్న రోడ్ల సమస్యకు పరిష్కారం లభించనుంది. ఈ సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ మాట్లాడుతూ.. మైనంపల్లి హనుమంతరావు మార్గదర్శకత్వం, సహకారంతో కౌకూర్ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. కింది బస్తీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పలుమార్లు సంబంధిత అధికారులకు వినతులు అందజేసి, నిరంతరం పర్యవేక్షించడం వల్లే ఈ పనులు కార్యరూపం దాల్చాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. దీర్ఘకాలంగా తమను వేధిస్తున్న రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చొరవ చూపిన మైనంపల్లి హనుమంతరావుకు కింది బస్తీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పనుల మంజూరు, అమలుకు సహకరించిన ఎంఎంసీ నార్త్ జోన్ జోనల్ కమిషనర్ సాంచిత్ గంగ్వార్ ఐఏఎస్, సూపరింటెండింగ్ ఇంజినీర్ లక్ష్మణ్, డీఈ పద్మలత, ఏఈ సత్యలక్ష్మి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్‌లకు మల్లికార్జున్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాప్రాల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శివరాజ్, అంజిరెడ్డి, అల్లి మల్లేష్, అల్లి పండు, అల్లి సత్యనారాయణ, గోమారం ప్రభాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ఆకుల సతి, అల్లి శ్రీకాంత్, అల్లి రాకేష్, యువ నాయకుడు రాజ్ కుమార్, కాంట్రాక్టర్ ఎస్.కె. శ్యామ్, కాలనీ పెద్దలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గోసాయిగూడలో భూముల రీ-సర్వే పనుల పరిశీలన

పారదర్శకంగా, తప్పులకు తావులేకుండా సకాలంలో పూర్తి చేయాలి.. అధికారులకు అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశం





మేడ్చల్ నవంబర్ 12 నిర్భయవార్త జిల్లా ప్రతినిధి: మేడ్చల్ మండలం గోసాయిగూడ గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే పనులను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. విజయేందర్ రెడ్డి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రీ-సర్వే ప్రక్రియ నిర్వహణ, భూముల హద్దుల గుర్తింపు, రెవెన్యూ రికార్డుల నమోదు తదితర అంశాలపై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రీ-సర్వే పనులను అత్యంత పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు, సర్వే బృందానికి దిశానిర్దేశం చేశారు. ఈ పర్యటనలో మేడ్చల్ తహసీల్దార్ భూపాల్, గ్రామ పరిపాలనా అధికారి (జీపీఓ), సర్వే బృందం సభ్యులు పాల్గొన్నారు.

తమ్మిడికుంట చెరువు అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన బండి రమేష్







మాదాపూర్ నవంబర్ 12 నిర్భయవార్త జిల్లా ప్రతినిధి: తమ్మిడికుంట చెరువు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చెరువు అభివృద్ధికి సంబంధించిన ఫొటో ప్రదర్శనను ముఖ్యమంత్రి తిలకించి, చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రామంతాపూర్ పెద్ద చెరువు వద్ద గుడిసెలు కోల్పోయిన బాధితులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ముఖ్యమంత్రి అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ తుమ్మిడికుంట చెరువు అభివృద్ధి పనులు ప్రారంభం కావడం సంతోషకరమని అన్నారు. చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణతో పాటు వాటి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. చెరువుల అభివృద్ధి వల్ల పరిసర ప్రాంతాల ప్రజలకు పర్యావరణపరంగా, మౌలిక వసతుల పరంగా ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వివ్ మహేందర్ రెడ్డి, సినీ నటుడు నాగార్జున, హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్, సీహెచ్ఎంసీ కమిషనర్ సృజన, లింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా కీసర పోలీసుల తనిఖీలు





నాగారం నవంబర్ 12 నిర్భయవార్త జిల్లా ప్రతినిధి: శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో భాగంగా నాగారం పరిధిలోని శిల్పనగర్‌లో కీసర పోలీసులు విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించారు. కీసర ఎస్‌హెచ్‌ఓ ఎలక్షన్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో వాహనాలను తనిఖీ చేసి, వాహనదారుల వివరాలను పరిశీలించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తూ ప్రజలకు భద్రతపై అవగాహన కల్పించారు. నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని వాహనదారులకు సూచించారు.

నవంబర్ 16న దేశవ్యాప్తంగా'జాతీయ పత్రికా దినోత్సవం'

విజయవాడ / చండీఘర్ , నిర్భయవార్త ప్రతినిధి ::నవంబర్ 16న 'జాతీయ పత్రికా దినోత్సవం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (IJU) పిలుపు ఇచ్చింది. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 1966 నవంబర్ 16 నుంచి పనిచేయడం ప్రారంభించి అరవై సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ ఏడాది జాతీయ పత్రికా దినోత్సవానికి ఒక ప్రత్యేకత ఏర్పడిందని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ అధ్యక్షుడు బల్విందర్ సింగ్ జమ్మూ , సెక్రెటరీ జనరల్ డి సోమసుందర్ గురువారం విడుదల చేసిన మీడియా ప్రకటనలో పేర్కొన్నారు.మీడియా స్వేచ్ఛ, జర్నలిజంలో నైతిక విలువల పరిరక్షణ , వృత్తి ప్రమాణాల పెంపుదల, జర్నలిస్టుల భద్రత వంటి అంశాలకోసం ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పనిచేస్తుందని , ఈసారి నవంబర్ 16 కౌన్సిల్ పని తీరును మదింపు చేసే ఒక సందర్భమని వారా ప్రకటనలో పేర్కొన్నారు.జర్నలిస్టులు, ప్రజాస్వామ్యవాదులు, పౌరసమాజ ప్రతినిధులను ఒక వేదికపైకి తెచ్చి జాతీయ పత్రికా దినోత్సవం నిర్వహించాలని వారా ప్రకటనలో పిలుపు ఇచ్చారు. పత్రికా స్వేచ్ఛ పరిరక్షణ, వర్కింగ్ జర్నలిస్టులకు మెరుగైన పని పరిస్థితులు, మీడియా సిబ్బంది రక్షణ, మహిళా జర్నలిస్టుల పని ప్రదేశాలలో భద్రత వంటి కీలక అంశాలపై ఈ సందర్భంగా చర్చించాలని ఆ ప్రకటనలో కోరారు.ఇటీవల ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (PCI) జారీ చేసిన భద్రతా మార్గదర్శకాలపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విధినిర్వహణలో ఉన్న జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని పోలీసులను ఆదేశించాల్సింది పోయి, నిరసనలకు జర్నలిస్టులు సురక్షిత దూరంలో ఉండాలని, లాఠీ చార్జీల సందర్భాల్లో తప్పించుకునే మార్గాలను ముందుగానే చూసుకోవాలని సలహా ఇవ్వడం దారుణమన్నారు. ఇది క్షేత్రస్థాయి నుంచి వార్తలు అందించే జర్నలిస్టుల ప్రాథమిక బాధ్యతను విస్మరించాలని కోరడమేనని పేర్కొన్నారు. పీసీఐ తన చట్టబద్ధమైన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని వారు డిమాండ్ చేశారు.


ఎన్టీఆర్ " మాల"లకు కేటాయించాలి

నిర్భయవార్త ప్రతినిధి :అమరావతి: ఇబ్రహీంపట్నం జడ్పిటిసి రెంటపల్లి వెంకటేశ్వరరావు జడ్పీ చైర్మన్ గా అవకాశం కల్పించాలని కోరుతున్న మాల ఐక్య వేదిక నాయకులు ఇబ్రహీంపట్నం జడ్పిటిసి గా భారీ మెజార్టీతో టిడిపి నుంచి గెలుపు జడ్పీటీసీగా పోటీచేసేందుకు అవకాశం కల్పించి గెలిపించిన స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గారికి, నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపిన వెంకటేశ్వరావు జిల్లాలో 1.75 లక్షల వరకు మాల సామాజిక వర్గం ఓట్లు...తిరువూరు, నందిగామ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు మాదిగ సామాజిక వర్గానికి చెందినవారే... ఎస్సీ కమిషన్ చైర్మన్ కూడా మాదిగ సామాజిక వర్గానికి చెందినవారే ఇటీవలె మాదిగ సామాజిక వర్గానికి చెందిన వర్ల రామయ్యకు ఎమ్మెల్సీ పదవీ ఎన్టీఆర్ జిల్లా జడ్పీ చైర్మన్ పదవిని మాల సామాజిక వర్గానికి చెందిన జడ్పిటిసికే కేటాయించాలని మాల ఐక్యవేదిక ఎన్టీఆర్ జిల్లా నాయకులు కోరుతున్నారు. ఇబ్రహీంపట్నం జడ్పిటిసి గా గెలిచిన రెంటపల్లి వెంకటేశ్వరరావుకు ఎన్టీఆర్ జిల్లా జడ్పీ చైర్మన్ పదవిని కేటాయించాలని మాల సంఘాల ఐక్య వేదిక నాయకులు కోరుతున్నారు. 20 సంవత్సరాలకు పైగా టిడిపిలో పనిచేస్తూ అన్ని ఎన్నికల్లో పార్టీ విజయానికి తన వంతు పాత్ర వెంకటేశ్వరరావు పోషిస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా పనిచేస్తూ గత ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి తన వంతు కృషి చేశారు. జడ్పీ చైర్మన్ గా అవకాశం కల్పిస్తే పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం జడ్పిటిసి గా పోటీ చేసే అవకాశం కల్పించి గెలిపించిన స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గారికి పార్టీ నాయకులకు కార్యకర్తలకు రెంటపల్లి వెంకటేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో కూడా మాల సామాజిక వర్గానికి రాజకీయ ప్రాధాన్యత లేకపోవడంతో ఎన్టీఆర్ జిల్లా జడ్పీ చైర్మన్ పదవి తప్పకుండా మాల సామాజిక వర్గానికి కేటాయించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో నందిగామ, తిరువూరు అసెంబ్లీ నియోజక వర్గాల నుంచి మాదిగ సామాజిక వర్గం నుంచి తంగిరాల సౌమ్య, కొటికలపూడి శ్రీనివాస రావులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.ఇటీవల ఎమ్మెల్సీ పదవిని కూడా ఎన్టీఆర్ జిల్లాకు చెందిన వర్ల రామయ్యకు అవకాశం కల్పించారు. ఆయన కూడా మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారే. ఎస్సీ కమిషన్ చైర్మన్ పదవి కూడా మాదిగ సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి జవహర్ కు ఇచ్చారు. ఎన్టీఆర్ జిల్లాలో మాల సామాజిక వర్గానికి సుమారు 1.75 లక్షల వరకు ఓట్లు ఉన్నాయి. కానీ జిల్లాలో రాజకీయంగా మాల సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత లేదని ఆ సామాజిక వర్గం వారు కోరుతున్నారు. జిల్లాలో మాల సామాజిక వర్గం జనాభా, ఓటర్ల సంఖ్య, రాజకీయ ప్రాతినిధ్యాన్ని పరిగణనలోకి తీసుకొని జడ్పీ చైర్మన్ పదవిని మాలలకు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. మాల సామాజిక వర్గానికి న్యాయం జరిగేలా రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు సానుకూలంగా స్పందించాలని వారు కోరుతున్నారు.



గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

రాష్ట్ర ఎన్నికల సంఘం వర్చువల్ సమావేశంలో పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు బి. విజయ కుమార్.



విజయవాడ: నిర్భయవార్త ప్రతినిధి : నవంబర్ 12,2026.:స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు బి.విజయ కుమార్ గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్వహించిన వర్చువల్ సమావేశంలో పాల్గొన్నారు. రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి దశకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ 13, 2026న సమగ్ర నోటిఫికేషన్లు జారీ చేయనున్న నేపథ్యంలో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు, ఎన్నికల నిర్వహణ మార్గదర్శకాలు, ఎన్నికల వ్యయ పరిశీలకులు చేపట్టాల్సిన విధులపై రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు దిశానిర్దేశం చేశారు. అభ్యర్థులు ఎన్నికల సంఘం నిర్దేశించిన వ్యయ పరిమితులకు లోబడి ఖర్చు చేసేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. అభ్యర్థుల వ్యయ రిజిస్టర్లతో పాటు షాడో రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహిస్తూ, నిర్ణీత గడువులో వ్యయ వివరాలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల సమయంలో నగదు, మద్యం, బహుమతులు, ఇతర కానుకల పంపిణీ వంటి ప్రలోభాలను అరికట్టేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్, వీడియో సర్వైలెన్స్ టీమ్స్ బృందాలను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ఎన్నికల సభలు, ర్యాలీలు, వాహనాల వినియోగం, ప్రచార సామగ్రికి సంబంధించిన అనుమతులను నిశితంగా పరిశీలించాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా బి.విజయ కుమార్ మాట్లాడుతూ, ఎన్టీఆర్ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను తు.చ. తప్పకుండా అమలు చేస్తామన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు ఎక్కడైనా గుర్తిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆర్టీసీ ఔట్‌సోర్సింగ్ -- కార్మికుల సమస్యలను పరిష్కరించాలి!

నిర్భయవార్త ప్రతినిధి :విజయవాడ:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఏపీఎస్ఆర్టీసీ (పీటీడీ)లోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులకు సకాలంలో వేతనాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏపీఎస్ఆర్టీసీ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి కిరణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. గంగాంజనేయులు ఒక ప్రత్యేక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి నెలా కష్టపడి విధులు నిర్వహిస్తున్న కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం వల్ల వారి కుటుంబాల జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారుతోందని తెలిపారు.ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాలో వేతనాలు చెల్లించాలని కార్మికులు కోరిన నేపథ్యంలో, అక్కడి డిపో యాజమాన్యం కార్మికులను విధులకు రావద్దని చెప్పినట్లు యూనియన్ దృష్టికి వచ్చిందని తెలిపారు . అంతేకాకుండా ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికులకు న్యాయం చేయాల్సింది పోయి, కొత్తవారిని తీసుకునేందుకు నోటిఫికేషన్ జారీ చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు .వేతనాలు అడగడం కార్మికులు చేసిన తప్పా? తమ శ్రమకు తగిన వేతనాలు కోరడం కార్మికుల హక్కు. వేతనాలు అడిగినందుకు వారిని విధులకు దూరం చేయడం, వారి స్థానంలో కొత్తవారిని నియమించేందుకు ప్రయత్నించడం అన్యాయం.రాష్ట్రవ్యాప్తంగా ఔట్‌సోర్సింగ్ కార్మికులపై కాంట్రాక్టర్ల దోపిడీరాష్ట్రంలోని పలు డిపోలు, వర్క్‌షాప్‌లలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఈఖీ, జూూ× వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు సక్రమంగా అందడం లేదని యూనియన్ ఆందోళన వ్యక్తం చేసింది. కార్మికుల వేతనాల నుంచిఖీ, జూూ× పేరుతో కోతలు విధిస్తున్నప్పటికీ, సంబంధిత ఖాతాల్లో నెలవారీ చెల్లింపులు సక్రమంగా జమ అవుతున్నాయా లేదా అన్నది పారదర్శకంగా ఉండటం లేదని పేర్కొంది.అదేవిధంగా కొంతమంది కాంట్రాక్టర్లు కార్మికుల నుంచి ఒక్కొక్కరి వద్ద నెలకు రూ.500 నుంచి రూ.2,000 వరకు వివిధ పేర్లతో కమిషన్లు వసూలు చేస్తున్నట్లు యూనియన్‌కు ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. ఇలాంటి అక్రమ వసూళ్ల వల్ల ఇప్పటికే తక్కువ వేతనాలతో కుటుంబాలను పోషించుకుంటున్న కార్మికులు మరింత ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఈ సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, కాంట్రాక్టర్ల వ్యవహారశైలిపై నిరంతర పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత ఆర్టీసీ యాజమాన్యంపై ఉందని స్పష్టం చేశారు.ఆర్టీసీ యాజమాన్యానికి యూనియన్ ప్రధాన డిమాండ్లు 1. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి. 2. ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికులను విధుల నుంచి తొలగించకుండా ఉద్యోగ భద్రత కల్పించాలి. 3. కొత్తవారి నియామకానికి జారీ చేసిన నోటిఫికేషన్‌ను పునఃపరిశీలించి, ముందుగా ప్రస్తుత కార్మికులకు న్యాయం చేయాలి. 4. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలా 5వ తేదీలోపు కార్మికుల వేతనాలు చెల్లించాలి. 5. ప్రతి కార్మికుడిఖీ, జూూ× చెల్లింపులను నెలవారీగా పరిశీలించి, వారి ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలి. 6. కార్మికుల నుంచి రూ.500 నుంచి రూ.2,000 వరకు అక్రమంగా వసూలు చేస్తున్న కమిషన్లపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. 7. కార్మికుల బ్యాంకు ఖాతాలు, ూూవీ కార్డులు, పాస్‌బుక్‌లు కాంట్రాక్టర్ల ఆధీనంలో ఉంచకుండా కార్మికులకే అప్పగించాలి. 8. కాంట్రాక్టర్ల బిల్లులను ప్రతి నెలా తనిఖీ చేసి, కార్మికులకు చెల్లించాల్సిన పూర్తి వేతనాలు, ఖీ, జూూ× తదితర సౌకర్యాలు అందుతున్నాయో లేదో నిర్ధారించాలి. 9. కార్మికులపై వేధింపులు, కక్షసాధింపు చర్యలకు పాల్పడకుండా తగిన ఆదేశాలు జారీ చేయాలి. 10. రాష్ట్రవ్యాప్తంగా ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి యూనియన్ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలి.ఆర్టీసీ సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికుల శ్రమను గుర్తించి, వారి న్యాయమైన హక్కులను కాపాడాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని నాయకులు స్పష్టం చేశారు.కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఏపీఎస్ఆర్టీసీ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు, ధర్నాలు, సమ్మెలు చేపడతామని రాష్ట్ర అధ్యక్షులు దాసరి కిరణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. గంగాంజనేయులు హెచ్చరించారు.

గన్నవరం జడ్పీటీసీ ఓట్ల లెక్కింపులో అక్రమాలు జరిగాయి: యార్లగడ్డ

వైసీపీ నేతలు ఒక్క జడ్పీటీసీ గెలుపుతో విర్రవీగడం హాస్యాస్పదం
బాపులపాడు 27 ఏళ్ల తర్వాత టీడీపీ జడ్పీటీసీ విజయం సాధించింది
వైసీపీ నేతల ట్రోలింగ్‌కు భయపడేది లేదు.. ఆత్మగౌరవంపై రాజీ లేదు: యార్లగడ్డ



నిర్భయవార్త గన్నవరం:గన్నవరం నియోజకవర్గంలో గత నాలుగైదు రోజులుగా సామాజిక మాధ్యమాలు, కొన్ని పత్రికల్లో జరుగుతున్న అసత్య ప్రచారాలు, పెయిడ్ ట్రోలింగ్‌పై ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో తాను రాజకీయాల్లోకి రాలేదని, ప్రజాసేవ చేయాలనే సంకల్పంతోనే రాజకీయాల్లో కొనసాగుతున్నానని స్పష్టం చేశారు. గన్నవరంలో కూటమి సాధించిన విజయాలను విస్మరించి, కేవలం 63 ఓట్ల తేడాతో గెలిచిన ఒక జడ్పీటీసీ స్థానాన్ని పట్టుకుని వైసీపి నాయకులు గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. వైసీపీ నాయకులకు నిజంగా ప్రజాబలంపై నమ్మకం ఉంటే 63 ఓట్లతో గెలిచిన జడ్పీటీసీ సభ్యుడితో తక్షణమే రాజీనామా చేయించి ఉప ఎన్నికకు రావాలని యార్లగడ్డ సవాల్ విసిరారు. ఉప ఎన్నికలో కూటమి అభ్యర్థి గెలవకపోతే ఐదు నిమిషాల్లో తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రాజకీయాల నుంచే తప్పుకుంటానని సంచలన ప్రకటన చేశారు. తాను గన్నవరంలో అడ్డదారిలో గెలవలేదని, పదేళ్లుగా చేసిన కష్టానికి, ప్రజల ఆదరణకు ప్రతిఫలంగానే విజయం సాధించానని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో కూటమి ధర్మానికి కట్టుబడి నాలుగు జడ్పీటీసీ స్థానాల్లో రెండింటిని బీజేపీ కి కేటాయించిన ఎమ్మెల్యేను తానేనని యార్లగడ్డ తెలిపారు. కూటమి ఐక్యత కోసం జనసేనకు 18 ఎంపీటీసీ స్థానాలు, ఒక ఎంపీపీ పదవిని కేటాయించామని వివరించారు. బాపులపాడు మండలంలో 1995 తర్వాత దాదాపు 27 ఏళ్లకు తెలుగుదేశం పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి చింతల వెంకట అప్పారావు 5,500కు పైగా ఓట్ల మెజారిటీతో విజయం సాధించారని గుర్తుచేశారు. కూటమి భాగస్వామ్య పక్షాలకు సముచిత ప్రాధాన్యం కల్పిస్తూ ఎన్నికల్లో ముందుకు సాగామని చెప్పారు. గత సార్వత్రిక ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గంలో కూటమి 37,625 ఓట్ల మెజారిటీతో విజయం సాధించిందని, మొత్తం ఓట్లలో కూటమికి 56 శాతం, వైసిపి 41 శాతం వచ్చాయని యార్లగడ్డ వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమికి 53.2 శాతం అంటే 53,250 ఓట్లు, వైసిపి 38 శాతం అంటే 35,260 ఓట్లు వచ్చాయని తెలిపారు. ఈ గణాంకాల ప్రకారం కూటమికి సుమారు 18 వేల ఓట్ల ఆధిక్యం ఉందని, ఓట్ల శాతంలోనూ 15 శాతం వ్యత్యాసం కొనసాగిందని పేర్కొన్నారు. గన్నవరం జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు సమయంలో చెల్లని ఓట్లను కూడా లెక్కలోకి తీసుకోవడం, కౌంటింగ్ కేంద్రం నుంచి ఏజెంట్లను బయటకు పంపడం వంటి అక్రమాలు చోటుచేసుకున్నాయని యార్లగడ్డ ఆరోపించారు. బీజేపీ అభ్యర్థి కుమారస్వామి కేవలం 63 ఓట్ల తేడాతో ఓటమి చెందడం బాధ కలిగించిందన్నారు. ఓట్ల బదిలీలో జరిగిన లోపాలే ఈ ఫలితానికి కారణమని పేర్కొంటూ, ఆ ఓటమికి పూర్తి బాధ్యత తానే తీసుకుంటానని స్పష్టం చేశారు. తాను రాజకీయాల్లో ఎప్పుడూ దందాలు చేయలేదని, ఎవరినీ చందాలు అడగలేదని, పార్టీల నుంచి డబ్బులు తీసుకోలేదని యార్లగడ్డ తెలిపారు. అమెరికాలో కష్టపడి సంపాదించిన సొంత డబ్బుతోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చానని చెప్పారు. తిరిగి రాజకీయాల్లోకి రావడానికి గల కారణాలను వివరిస్తూ నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ తన అభిప్రాయాలను తెలియజేసేందుకు పోస్టల్ శాఖకు రూ.11 లక్షలు చెల్లించి ఉత్తరాలు పంపిన విషయాన్ని గుర్తుచేశారు. ధనబలానికి ప్రాధాన్యం ఇవ్వకుండా పార్టీ కోసం కష్టపడిన సాధారణ కార్యకర్తలకు పదవులు కల్పించామని యార్లగడ్డ వివరించారు. సాధారణ బూత్ ఏజెంట్‌గా పనిచేసిన తిరువీధి నరేష్ భార్యకు గన్నవరం ఎంపీపీ పదవి కల్పించామని, విజయవాడ రూరల్‌కు 30 ఏళ్ల యువకుడు పరుచూరు నరేష్‌కు అవకాశం ఇచ్చామని తెలిపారు. రాజకీయాల్లో సాధారణ కార్యకర్తలకు, యువ నాయకత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలన్న ఉద్దేశంతో నే ఈ నిర్ణయాలు తీసుకున్నామని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై జరిగిన దాడి కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తి జడ్పీటీసీగా గెలవడం బాధాకరమని యార్లగడ్డ వ్యాఖ్యానించారు. గతంలో వైసీపీలో ఉన్నప్పుడే ఎన్టీఆర్ కుమార్తెను అవమానించిన గత ఎమ్మెల్యే తీరును నియోజకవర్గంలో తాను మాత్రమే బహిరంగంగా ఖండించానని గుర్తుచేశారు. వ్యక్తిగత ఆత్మగౌరవం, నైతిక విలువలకు తాను ఎప్పుడూ ప్రాధాన్యం ఇస్తానని, అవసరమైతే రాజకీయాలను వదులుకోవడానికి కూడా సిద్ధమే కానీ ఆత్మగౌరవాన్ని మాత్రం వదులుకోనని స్పష్టం చేశారు. గత నాలుగైదు రోజులుగా సామాజిక మాధ్యమాల్లో తనపై జరుగుతున్న పెయిడ్ ట్రోలింగ్ తీవ్రంగా బాధించిందని యార్లగడ్డ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల కోసం నిజాయితీగా పనిచేసే వ్యక్తుల మనసు గాయపడేలా అసత్య ప్రచారాలు చేయడం సరికాదన్నారు. వాస్తవాలను తెలుసుకోకుండా వ్యక్తిగత విమర్శలు, నిరాధార ఆరోపణలు చేయవద్దని మీడియా ప్రతినిధులు, సామాజిక మాధ్యమాల నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు.

గోపు సత్యనారాయణ దంపతులకు ఘన సన్మానం.

విజేతలకు అభినందనలు తెలిపిన టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి -- గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపు

నిర్భయవార్త ప్రతినిధి :మచిలీపట్నం ప్రతినిధి:ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి తరఫున ఘన విజయం సాధించిన జెడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులు కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ప్ర ధాన కార్యదర్శి శ్రీ గోపు సత్యనారాయణను ఆయన నివానంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎన్నికల్లో విజయం సాధించిన జెడ్పీటీసీ, ఎంపీటీసీ ప్రజాప్రతినిధులందరూ గోపు సత్యనారాయణకు, ఆయన సతీమణికి శాలువాలు కప్పి, పుష్పగు చ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.అనంతరం గోపు సత్యనారాయణ విజేతలందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ప్రజలు తమపై ఎంతో నమ్మకంతో బాధ్యతలు అప్పగించారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కాకర భవాని -- కాకర కాంతారావు, ఎర్రంశెట్టి నాని, కొక్కిలిగడ్డ శ్రీను, బొలిశెట్టి నాని, పసుపులేటి నాగరాజు, వంక రమేష్, వంక నందేశ్వరరావు, వంక నాగమల్లేశ్వరరావు, వంక రాంబాబు, వీర శ్రీనివాసరావు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.



తెలంగాణ పోలీస్ శాఖలో భారీ ప్రక్షాళన..

(మొదటిపేజీ తరువాయి)

అలాగే జైళ్ల శాఖ డీజీగా (డీజీపీ ప్రిజన్స్) స్వాతి లక్రా, టీజీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్‌గా (ఎండీ) అనిల్ కుమార్, గ్రేహౌండ్స్ మరియు ఆక్టోపస్ డీజీపీగా విక్రమ్ సింగ్ మాన్ నియమితులయ్యారు.మరోవైపు.. ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, రోడ్, రైల్ సేఫ్టీ బ్యూరో డైరెక్టర్‌గా స్టీఫెన్ రవీంద్రకు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. శాంతిభద్రతల (లా అండ్ ఆర్డర్) అదనపు డీజీపీగా అకున్ సబర్వాల్, పోలీస్ ట్రైనింగ్ అదనపు డీజీపీగా సంజయ్ కుమార్ జైన్ బదిలీ అయ్యారు. ఐజీ స్థాయి అధికారుల విషయానికి వస్తే.. ఇంటెలిజెన్స్ ఐజీగా కార్తికేయ, యాంటీ కరప్షన్ బ్యూరో (ఏసీబీ) ఐజీగా ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, రైల్వే ఐజీగా కే.రమేష్ నాయుడు నియమితులయ్యారు. ఇక రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ విభాగాల జాయింట్ డైరెక్టర్‌గా డి.జోయల్ డేవిస్, టీజీ-టీఎంఏఆర్ఎస్ డిప్యూటీ డైరెక్టర్ (అడ్మిన్)గా శ్రీ బాలాదేవి బాధ్యతలు చేపట్టనున్నారు.డీఐజీ, డీసీపీ స్థాయిలోనూ ప్రభుత్వం పలు మార్పులు చేసింది. ఇంటెలిజెన్స్ డీఐజీగా ఆర్.భాస్కరన్‌కు అదనపు బాధ్యతలు అప్పగించగా, జోన్-2 (బాసర) డీఐజీగా కే.నారాయణ నాయక్, డీఐజీ కోఆర్డినేషన్‌గా ఎల్.ఎస్.చౌహాన్ నియమితులయ్యారు. జోన్-8 (జోగులాంబ) డీఐజీగా చందనా దీప్తికి అదనపు బాధ్యతలు కేటాయించడంతో పాటు, జోన్-6 (చార్మినార్) డీఐజీగా అదనపు బాధ్యతలపై ఉత్తర్వులు వెలువడ్డాయి. వీరితో పాటు హైదరాబాద్ సిటీ డీసీపీగా వి.అరవింద బాబును నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

పిగ్లిపూర్ అభివృద్ధిలో మరో ముందడుగు..

20 ఏళ్ల రహదారి సమస్యకు పరిష్కారం

సర్పంచ్ కోట ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు పూర్తి
మాటలకే పరిమితం కాకుండా చేతల్లో అభివృద్ధి చూపించడమే లక్ష్యం: సర్పంచ్



నిర్భయవార్త ప్రతినిధి :అబ్దుల్లాపూర్‌మెట్:

పిగ్లిపూర్ గ్రామ అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడింది. గ్రామ సర్పంచ్ కోట ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక చొరవ, ఆధ్వర్యంలో గ్రామంలో పలు చోట్ల నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను విజయవంతంగా పూర్తి చేశారు. గ్రామంలోని జక్కుల యాదమ్మ ఇంటి దగ్గర నుంచి కోట సత్తిరెడ్డి భూమి వరకు, అలాగే మహిదిమియా ఇంటి వరకు నిర్మించిన సీసీ రోడ్ల పనులను గురువారం సర్పంచ్ కోట ప్రభాకర్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పరిశీలించారు. గత 20 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రహదారి సమస్యకు ఎట్టకేలకు శాశ్వత పరిష్కారం లభించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి వీధికి మెరుగైన సౌకర్యాలు కల్పించడమే నా సంకల్పం: సర్పంచ్ కోట ప్రభాకర్ రెడ్డి

ఈ సందర్భంగా సర్పంచ్ కోట ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ ప్రజల ఇబ్బందులను స్వయంగా గుర్తించి, వారి అవసరాలకు మొదటి ప్రాధాన్యతనిస్తున్నామని తెలిపారు. “సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచే పిగ్లిపూర్ గ్రామ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. గత 20 ఏళ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యకు నేడు పరిష్కారం చూపించడం ఎంతో సంతోషంగా, సంతృప్తిగా ఉంది. కేవలం మాటలకే పరిమితం కాకుండా.. చేతల్లో అభివృద్ధిని చేసి చూపించడమే మా ప్రధాన లక్ష్యం. గ్రామంలోని ప్రతి వీధికి మెరుగైన రోడ్లు, ప్రతి కుటుంబానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే నా సంకల్పం” అని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులోనూ గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి (సెక్రటరీ), ఉప సర్పంచ్, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి నూతన మీడియా కమిటీకి ఎమ్మెల్యే నాగరాజు సన్మానం

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు.. శాలువాలతో ఘనంగా సత్కారం



నిర్భయవార్త ప్రతినిధి : హనుమకొండ: హసన్‌పర్తి మండల నూతన మీడియా కమిటీ సభ్యులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సన్మానించారు. గురువారం హనుమ కొండలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియా కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి నూతన కమిటీ ఏర్పాటును తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాలు కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హసన్‌పర్తి మండల నూతన మీడియా కమిటీకి తన పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ జర్నలిస్టులు నిర్వహిస్తున్న పాత్ర ప్రాధాన్యతను గుర్తిస్తున్నానని పేర్కొన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నూతన కమిటీ సభ్యులు ఐక్యంగా పనిచేస్తూ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

'ఒక్కటి కూడా పెండింగ్ ఉండొద్దు'..

(మొదటిపేజీ తరువాయి)

సంబంధించి మెమోలు, 22-ఎ జాబితాలో ఉన్నప్పటికీ జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ, మున్సిపల్ అనుమతులు కలిగిన ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు అనుమతులు, యూఎల్‌సీ దరఖాస్తుల పరిష్కారం, నాలా ప్రక్రియ పూర్తికాని పట్టా భూముల సమస్యల పరిష్కారం, జీవో 59 అమలు తదితర అంశాలకు సంబంధించి ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ అంశాలకు సంబంధించి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని, ఏ ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్‌లో ఉండటానికి వీల్లేదని మంత్రి స్పష్టం చేశారు.

కలెక్టర్లదే బాధ్యత

ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లదేనని పేర్కొన్నారు. ప్రతి వారం జిల్లా స్థాయిలో కలెక్టర్, జిల్లా రిజిస్ట్రార్, ఇతర సంబంధిత అధికారులు సమావేశమై 22-ఎ సమస్యల పరిష్కారంపై సమీక్షించుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలో పరిష్కరించడానికి వీలుకాని అంశాలను రెవెన్యూ శాఖ కార్యదర్శి డీఎస్ లోకేష్‌కుమార్ నాయకత్వంలోని ఉన్నతస్థాయి కమిటీకి సిఫార్సు చేయాలని సూచించారు. ప్రభుత్వం తీసుకుంటున్న విధానపరమైన నిర్ణయాలు, జారీ చేస్తున్న జీవోలు, మెమోలు కేవలం ప్రభుత్వ ఉత్తర్వులకే పరిమితం కాకూడదని, వాటి అసలు ఉద్దేశం క్షేత్రస్థాయిలో అమలైనప్పుడే ప్రజలకు నిజమైన మేలు జరుగుతుందని మంత్రి అన్నారు. ముఖ్యంగా కలెక్టర్లు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను క్షుణ్ణంగా పరిశీలించి, వాటి ప్రకారం అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

కోర్టు అంశాలపై నివేదిక

యూఎల్‌సీకి సంబంధించి వివిధ కోర్టులు వెలువరించిన తుది తీర్పులు, ప్రభుత్వం తరఫున స్పెషల్ లీవ్ పిటిషన్లు (ఎస్ఎల్‌పీలు) దాఖలు చేసే అంశాలు, ఎస్ఎల్‌పీలు దాఖలు చేయడానికి అవకాశం లేని ఇతర అంశాలన్నింటిపై వారం రోజుల్లోగా ఉన్నతస్థాయి కమిటీ సమగ్ర నివేదిక అందించాలని మంత్రి సూచించారు. ఈ నివేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి రెగ్యులరైజేషన్‌పై తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. 22-ఎ జాబితాలో ఉన్న ప్రతి భూమికి సంబంధించిన రెవెన్యూ రికార్డులు, రిజిస్ట్రేషన్ వివరాలు, సంబంధిత ఆధారాలను సమగ్రంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులను నిర్ధారించిన తర్వాతే తగిన నిర్ణయాలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నిజమైన యజమానులు తమ భూములపై హక్కులు పొందేందుకు అనవసరమైన జాప్యం జరగకుండా, కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితులు లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడంలో అధికారులు బాధ్యతా యుతంగా వ్యవహరించాలని, అర్హులకు న్యాయం చేసే క్రమంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని మంత్రి స్పష్టం చేశారు. అదే సమయంలో ప్రభుత్వ భూములు, ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన భూముల విషయంలో నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు.

అయ్యప్ప స్వాములకు గుడ్ న్యూస్..

శబరిమలకు 54 ప్రత్యేక రైళ్లు



జాతీయం:

మండల-మకరవిళక్కు తీర్థయాత్ర సీజన్‌లో శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. 2026 నవంబర్ నుండి 2027 జనవరి మధ్య మొత్తం 54 ప్రత్యేక రైళ్లను నడవనున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్, చర్లపల్లి, నాందేడ్ స్టేషన్ల నుండి కేరళలోని కొల్లాంకు ఈ సర్వీసులు అందుబాటులో ఉంటాయి. దీనివల్ల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర ప్రాంతాల భక్తులకు ప్రయాణం మరింత సులభతరం కానుంది.

1. హైదరాబాద్ - కొల్లాం - హైదరాబాద్ (రైలు నం.07193 / 07194)

07193 (హైదరాబాద్ - కొల్లాం): డిసెంబర్ 5, 12, 19, 26 తేదీల్లో (శనివారాల్లో) రాత్రి 11:10 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి, సోమవారం ఉదయం 7:15 గంటలకు కొల్లాం చేరుకుంటుంది.

07194 (కొల్లాం - హైదరాబాద్): డిసెంబర్ 7, 14, 21, 28 తేదీల్లో (సోమవారాల్లో) ఉదయం 10:55 గంటలకు కొల్లాం నుంచి బయలుదేరి, మంగళవారం సాయంత్రం 6:30 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది.

ప్రధాన స్టాప్‌లు : సికింద్రాబాద్, చర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల, గుంటూరు, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, పెరంబూర్, అరక్కోణం, కాట్పాడి, జోలార్‌పెట్టై, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, పొదనూరు, పాలక్కాడ్, త్రిస్సూర్, అలువా, ఎర్నాకులం టౌన్, కొట్టాయం, చంగనాశేరి, తిరువల్లా, చెంగన్నూర్, మావేలికర, కాయంకుళం.

2. చర్లపల్లి -- కొల్లాం -- చర్లపల్లి (నల్గొండ, గుంటూరు మీదుగా)

07180 / 07181: రైలు నం. 07180 నవంబర్ 20, 27 మరియు డిసెంబర్ 4, 11, 18, 25 తేదీల్లో (శుక్రవారాల్లో) రాత్రి 11:45 గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి ఆదివారం ఉదయం 7:55 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రైలు నం. 07181 నవంబర్ 22, 29 మరియు డిసెంబర్ 6, 13, 20, 27 తేదీల్లో (ఆదివారాల్లో) ఉదయం 10:55 గంటలకు కొల్లాం నుంచి బయలుదేరి సోమవారం సాయంత్రం 7:00 గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది.

07195 / 07196: రైలు నం. 07195 నవంబర్ 22, 29, డిసెంబర్ 6, 13, 20, 27 మరియు 2027 జనవరి 3, 10, 17 తేదీల్లో (ఆదివారాల్లో) రాత్రి 11:45 గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి మంగళవారం ఉదయం 7:55 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రైలు నం. 07196 నవంబర్ 24, డిసెంబర్ 1, 8, 15, 22, 29 మరియు 2027 జనవరి 5, 12, 19 తేదీల్లో (మంగళవారాల్లో) ఉదయం 10:55 గంటలకు కొల్లాం నుంచి బయలుదేరి బుధవారం సాయంత్రం 7:00 గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది.

07197 / 07198: రైలు నం. 07197 డిసెంబర్ 2, 9, 16, 23 తేదీల్లో (బుధవారాల్లో) రాత్రి 11:45 గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి శుక్రవారం ఉదయం 7:55 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రైలు నం. 07198 డిసెంబర్ 4, 11, 18, 25 తేదీల్లో (శుక్రవారాల్లో) ఉదయం 10:55 గంటలకు కొల్లాం నుంచి బయలుదేరి శనివారం సాయంత్రం 7:00 గంటలకు చర్లవల్లి చేరుకుంటుంది.

ప్రధాన స్టాప్‌లు: నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల, గుంటూరు, తెనాలి, బావట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, పెరంబూర్, అరక్కోణం, కాట్పాడి, జోలార్‌పెట్టై, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, పొదనూరు, పాలక్కాడ్, త్రిస్సూర్, అలువా, ఎర్నాకులం టౌన్, కొట్టాయం, చంగనాశేరి, తిరువల్లా, చెంగన్నూర్, మావేలికర, కాయంకుళం.

3. చర్లపల్లి -- కొల్లాం -- చర్లపల్లి (కాజీపేట, విజయవాడ మీదుగా - రైలు నం. 07199 / 07200)

07199 (చర్లపల్లి - కొల్లాం): రైల్వే ప్రకటన ప్రకారం నవంబర్ 30 మరియు డిసెంబర్ 6, 13 తేదీల్లో రాత్రి 10:40 గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి శుక్రవారం ఉదయం 7:55 గంటలకు కొల్లాం చేరుకుంటుంది (నవంబర్ 30 తేదీకి సంబంధించిన వారం మరియు సమయ వివరాలను బుకింగ్ సమయంలో అధికారిక రైల్వే నోటిఫికేషన్‌తో సరిచూసుకోవాలి)

NOVELIX PHARMACEUTICALS LIMITED
(Formerly Known as TRIMURTHI LIMITED)
CIN: L67120TG1994PLC018956
H No: 3-6-237/610, Flat No: 610, 6Th Floor, Lingapur LA Builders,
Also Known as Amrutha Estates, Himayat Nagar, Hyderabad, Telangana- 500029
Ph No: +91 8977631044 Email: novelixpharmaceuticals@gmail.com
Website: https://novelixpharma.com SCRIP CODE: 536565

EXTRACT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND HALF YEAR ENDED ON 30TH SEPTEMBER 2026 (Rs. In Lakhs except EPS)

Particulars		3 Months ended	Preceding 3 Months ended	Corre-sponding 3 Months ended in previous year	6 Months ended	Corre-sponding 6 Months ended in previous year	Year ended
		30/09/2026	30/06/2026	30/09/2025	30/09/2026	30/09/2025	31/03/2026
		Unaudited	Unaudited	Unaudited	Unaudited	Unaudited	Audited
Revenue from operation		4,473.12	3,691.39	3,635.89	8,164.51	5,871.01	13,230.62
Other Income		-	0.12	3.25	0.12	3.25	3.26
Total Revenue		4,473.12	3,691.51	3,639.14	8,164.62	5,874.26	13,233.88
EBT		186.62	111.53	71.89	298.15	88.84	340.43
PAT		156.32	117.89	53.31	274.21	64.03	255.66
EPS	Basic	0.57	0.49	0.37	0.96	0.44	1.21
	Diluted	0.57	0.49	0.49	0.96	0.58	1.75

The Results, along with the Auditor's Limited Review Report, have been posted on the Company's website at https://novelixpharma.com/ and can be accessed by scanning the QR Code.
Note: The above intimation is in accordance with regulation 33 read with Regulation 47 (1) of the SEBI (Listing Obligation & Disclosure Requirements) Regulations, 2015

By the order of the Board
For Novelix Pharmaceuticals Limited
Sd/- Gnana Prakash Gattu
(Whole-time director) DIN: 00517921

Date: 11/11/2026
Place: Hyderabad

సినిమాసోర్ట్

‘వారణాసి’.. ఏడాదిగా ఒక్కటేనా..

మహేష్ బాబు, రాజమౌళి కాంబినేషన్‌లో వస్తున్న ‘వారణాసి’ నుంచి ఏడాదిగా కొత్త వీడియో రాకపోవడంతో అభిమానులు ఎదురుచూస్తున్నారు. 2027 ఏప్రిల్ 7న విడుదల కానున్న ఈ సినిమాకు ఐదు నెలలే సమయం ఉండటంతో ప్రమోషన్లపై ఆసక్తి పెరిగింది. నవంబర్ 15తో కాన్సెప్ట్ వీడియోకు ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో క్రిస్మస్‌లోపు కొత్త అప్‌డేట్ వస్తుందేమోనని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. రాజమౌళి సినిమా కోసం ఏళ్ల తరబడి ఎదురుచూడటం అభిమానులకు కొత్తేమీ కాదు. కానీ ఈసారి మహేష్ బాబు సినిమా కావడంతో ఆ ఎదురుచూపులు మరింత ఎక్కువయ్యాయి. సినిమా మొదలైనప్పటి నుంచి ప్రతి చిన్న అప్డేట్ కోసం ఫ్యాన్స్ వెతుకుతున్నారు. గత ఏడాది నవంబర్‌లో ‘వారణాసి’ కాన్సెప్ట్ వీడియోను భారీ ఈవెంట్‌లో విడుదల చేశారు. అప్పట్లో ఆ విజువల్స్ చూసి అభిమానులు బాగా ఎగ్జైట్ అయ్యారు. కానీ ఏడాది గడుస్తున్నా మరో పెద్ద వీడియో మాత్రం రాలేదు. నిజానికి రాజమౌళి సినిమాలకు రెగ్యులర్ ప్రమోషన్ల అవసరం పెద్దగా ఉండదు. ఆయన ఒక్క వీడియో విడుదల చేసినా దేశవ్యాప్తంగా మంచి బజ్ వస్తుంది. ‘బాహుబలి’, ‘===’ సినిమాలతో సంపాదించుకున్న క్రేజ్ అలాంటిది. అయితే ఈసారి ‘వారణాసి’ విషయంలో అదే పద్ధతి ఎంతవరకు పనిచేస్తుందనేది ఆసక్తికరం. ఎందుకంటే ఇది కేవలం తెలుగు, హిందీ ప్రేక్షకుల కోసమే తీస్తున్న సినిమా కాదు. అంతర్జాతీయ ప్రేక్షకులను కూడా టార్గెట్ చేస్తున్నారు. మరోవైపు ‘వారణాసి’ కాన్సెప్ట్ వీడియోలోనే రాజమౌళి చాలా విషయాలు చూపించారు. ప్రపంచంలోని వేర్వేరు ప్రాంతాలు, అడ్వెంచర్, రామాయణంలోని కుంభకర్ణుడి ఎపిసోడ్‌తో సినిమాపై అంచనాలు పెంచారు. మహేష్ బాబును కొత్త లుక్‌లో చూపించారు. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ పాత్రలను కూడా పరిచయం చేశారు. అయితే సినిమా ఎలా ఉండబోతోందనే పూర్తి అవగాహన మాత్రం ఆ వీడియోతో రాలేదు. ఇక ‘===’ సమయంలో పరిస్థితి వేరు. ఎన్టీఆర్, రామ్ చరణ్ ఇద్దరికీ అప్పటికే తెలుగు రాష్ట్రాల్లో భారీ మార్కెట్ ఉంది. కానీ మహేష్ బాబుకు ‘వారణాసి’ మొదటి పాన్ ఇండియా సినిమా. అలాంటి హీరోను ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేయాలంటే రాజమౌళి పేరు ఒక్కటే కాకుండా సినిమా కంటెంట్‌ను కూడా ఎక్కువగా చూపించాల్సి ఉంటుంది. ముఖ్యంగా హిందీ, విదేశీ ప్రేక్షకులకు కథలోని ప్రధాన అంశాలను పరిచయం చేయడం ఉపయోగపడుతుంది. ఇప్పటికే ‘వారణాసి’ విడుదలకు 2027 ఏప్రిల్ 7 అని తేదీని ప్రకటించారు. అంటే సినిమాకు ఇంకా ఐదు నెలల సమయమే ఉంది. ఈ గ్యాప్‌లో పాటలు, పాత్రలకు సంబంధించిన వీడియోలు, ట్రైలర్ వంటి ప్రమోషన్లు చేయాల్సి ఉంటుంది. గతంలోRRRకోసం రాజమౌళి పలు నగరాల్లో ఈవెంట్లు నిర్వహించారు. ఈసారి విదేశాల్లో కూడా పెద్ద ఎత్తున ప్రచారం చేయాల్సి రావచ్చు. అయితే ఇంతకాలం కొత్త వీడియో రాకపోవడం వల్ల సినిమాపై క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదు. మహేష్, రాజమౌళి కాంబినేషన్‌కు ఉన్న డిమాండ్ ఇప్పటికీ భారీగానే ఉంది. కానీ గత ఏడాది వచ్చిన కాన్సెప్ట్ వీడియోనే మళ్లీ మళ్లీ చూపిస్తూ విడుదల వరకు వెళ్లడం కష్టం.



సూర్యతో నాకు పోలికేంటి? ఆయన లెజెండ్!

సూర్య నటించిన ‘సీన్’లో నాస్లెన్ నటనకు ప్రశంసలు దక్కుతున్నాయి. సూర్యతో పోల్చడంపై స్పందించిన నాస్లెన్.. ఆయన లెజెండరీ నటుడని, తనను ఆయనతో పోల్చడం సరికాదన్నారు. సూర్య అద్భుతంగా నటించారని, ఆయనతో కలిసి స్క్రీన్ పంచుకోవడం ప్రత్యేక అనుభూతినిచ్చిందని తెలిపారు. ఈ సినిమాతో నాస్లెన్‌కు తమిళంలో మంచి గుర్తింపు లభించింది. కోలీవుడ్ స్టార్ హీరో సూర్య కథానాయకుడిగా జీత్తు మాధవన్ దర్శకత్వంలో తెరకెక్కిన -సీన్- ఇటీవలే రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. తమిళ్ లో సినిమా బ్లాక్ బస్టర్ అయింది. దీంతో సూర్య కెరీర్ లో హ్యాట్రిక్ నమోదైంద. ఇందులో సూర్య సహా నాస్లన్ పెర్ఫార్మెన్ కు మంచి ప్రశంసలు దక్కుతున్నాయి. స్టార్ డైరెక్టర్ అట్లీ సైతం నాస్లన్ నటనను ప్రశంసించకుండా ఉండలేకపోయారు. ప్యూచర్ స్టార్ అంటూ కొనియాడారు. నాస్లెన్ పూర్తి విభిన్నమైన నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించి ఆశ్చర్యపరిచారు. క్యూట్ లవర్ బాయ్ ఇమేజ్‌ను పక్కన పెట్టి బలమైన పాత్రలో నటించిన నాస్లెన్ నటనకు తమిళ ప్రేక్షకులతో పాటు విమర్శకుల నుంచి కూడా ప్రశంసల వర్షం కురుస్తోంది.తాజాగా ఓ మీడియా మీట్ లో నాస్లెన్ కు ఓ ఆసక్తికర ప్రశ్న ఎదురైంది. చిత్రంలో నటన పరంగా నువ్వు సూర్య కంటే బాగా చేశావంటూ వస్తున్న ప్రశంసలు..సూర్యతో పోలికలపై మీ స్పందన ఏంటని ప్రశ్నించగా.. నాస్లెన్ ఆ పోలికలను సున్నితంగా తిరస్కరించారు. సూర్య గారితో తనను పోల్చడం సరికాదని.. ఆయనతో పోలికేంటని నవ్వేసారు. - సూర్య సర్ లెజెండ్. ఆయనతో పోల్చొద్దు. చిత్రంలో సూర్య సర్ అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. ఆయన ఎన్నోసార్లు నటనతో తాననని తాను ఎంటో నిరూపించుకున్నారు. అలాంటి సీనియర్, లెజెండరీ యాక్టర్‌తో నన్ను పోల్చడం కరెక్ట్ కాదు. ఈ పాత్ర చేయడం అంత ఈజీ కాదు. కానీ ఆయన దానిని ఎంత పర్ఫెక్షన్‌తో చేశారో? అందరం చూశాం- అంటూ సూర్యపై అభిమానాన్ని చాటుకున్నారు. ఇదే సమయంలో సూర్యతో కలిసి స్క్రీన్ తను పంచుకోవడం..ముఖ్యంగా సూర్యను కొట్టే సన్నివేశంలో నటించడం తనకెలాంటి అనుభూతినిచ్చిందో నాస్లెన్ గుర్తు చేసుకున్నారు. కథ వింటున్నప్పుడు, షూటింగ్ సమయంలోనూ ఎన్నోసార్లు ఆశ్చర్యపోయానని తాను ఎంతో ఆరాధించే నటుడితో కలిసి నటించడం ప్రత్యేకమైన అనుభూతిని ఇచ్చిందన్నారు.నాస్లెన్ విషయానికి వస్తే అతడు మలయాళ నటుడు. అక్కడ చాలా సినిమాల్లో నటించాడు. నటుడిగా మంచి గుర్తింపు దక్కింది. కానీ సీన్ సినిమాతో సౌత్ ఇండియాలో తన ఐడెంటిటీనే మారిపోయింది. ఇదే తమిళ్ లో నాస్లెన్ తొలి చిత్రం. ఈ నేపథ్యంలో ఇకపై కోలీవుడ్ సహా టాలీవుడ్ లో మంచి అవకాశాలు వచ్చే సన్నివేశం కనిపిస్తుంది. ట్యాలెంటెడ్ నటుల్ని వెతికి పట్టుకోవడం...పర భాషా నటులకు అవకాశాలు కల్పించడంలో టాలీవుడ్ ముందుంటుంది అన్న సంగతి తెలిసిందే.



200 ఏళ్ల చరిత్ర కలిగిన ఆభరణాలు..

కరీనాకపూర్ కు వారసత్వంగా ఇంకేం లభించాయంటే?

దీపావళి సందర్భంగా కరీనా కపూర్ ధరించిన 30 క్యారెట్ల పచ్చ ఆభరణంపై వివాదం మొదలైంది. దానిపై ఖురాన్‌లోని ‘ఆయత్ అల్ కుర్సీ’ వచనం ఉండటంతో కాంగ్రెస్ నేత అబ్బాస్ హఫీజ్ ఆమెకు, స్టైలిస్ట్ రియా కపూర్‌కు నోటీసులు పంపారు. ఈ నేపథ్యంలో సైఫ్ కుటుంబ వారసత్వ ఆస్తులు చర్చకు వచ్చాయి. గురుగ్రామ్‌లోని రూ.800 కోట్ల ప్యాలెస్‌తో పాటు, వీరిద్దరి ఆస్తుల విలువ రూ.1,685 కోట్లుగా సమాచారం. ప్రముఖ బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనాకపూర్ ఖాన్ ఇప్పుడు వివాదంలో చిక్కుకున్నారు.ఈమె ధరించిన 200 ఏళ్ల చరిత్ర కలిగిన ఒక రాజవంశ ఆభరణం వివాదానికి దారితీసింది. విషయంలోకి వెళ్తే దీపావళి సందర్భంగా ఈమె ధరించిన 30 క్యారెట్ల పచ్చ లాకెట్ పై పవిత్ర ఖురాన్ లోని ‘ఆయత్ అల్ - కుర్సీ’ వచనం చెక్కి ఉండడంతో ఇప్పుడు అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ నేషనల్ మీడియా కోఆర్డినేటర్ అబ్బాస్ హఫీజ్.. కరీనాకపూర్ అలాగే ఆమె స్టైలిస్ట్ రియా కపూర్లకు నోటీసులు పంపించడంతో ఈ వివాదం కాస్త సోషల్ మీడియాలో ఒక్కసారిగా వైరల్ అయిపోయింది. ఈ ఒక్క ఘటనతో కరీనాకపూర్ కి తన భర్త కుటుంబం నుండి ఇంకెన్ని ఆస్తులు వారసత్వంగా లభించాయి అనే వార్తలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. పటౌడీ, భోపాల్ రాజవంశానికి చెందిన సైఫ్ అలీ ఖాన్.. రాజకుటుంబం ద్వారా పొందిన వారసత్వ ఆభరణాలు, రాజ భవనాల హక్కులు సైఫ్ అలీ ఖాన్ ద్వారా తన భార్య కరీనాకపూర్ ఖాన్ కి కూడా సంక్రమించాయి. నిజానికి వీరి స్థిరాస్తుల వారసత్వం చుట్టూ కొన్ని చట్టపరమైన, ఆర్థిక వివాదాలు చుట్టుముట్టిన విషయం తెలిసిందే. ఇలాంటి సమయంలో రాజ కుటుంబం నుండి వీరికి లభించిన ఆస్తుల వివరాలు అన్ని ఇప్పుడు వైరల్ గా మారాయి. భోపాల్ చివరి నవాబ్ ఆయన హమీదుల్లా ఖాన్ కాలం నాటి అనగా 200 ఏళ్ల సంవత్సరాల క్రితం నాటి అరుదైన వజ్రాల ఆభరణం ‘కల్గి’ కరీనా కపూర్ కి వారసత్వంగా లభించింది. అయితే ఈ ఆభరణాన్ని 2012లో సైఫ్ అలీ ఖాన్ తన వివాహ సమయంలో ధరించగా.. 2026 దీపావళి వేడుకల్లో కరీనాకపూర్ ధరించి ఇప్పుడు వివాదంలో చిక్కుకుంది. ఈ 30 క్యారెట్ల అరుదైన బంగారు ఆభరణం సైఫ్ అలీ ఖాన్ నానమ్మ సాజిదా సుల్తాన్ కరీనాకపూర్ కి వారసత్వంగా అందించారు. దీంతోపాటు హర్యానాలోని గురుగ్రామ్ లో 10 ఎకరాల విస్తీర్ణంలో 150 గదులతో నిర్మించబడిన సుమారుగా



రూ.800 కోట్ల విలువైన రాజభవనం కూడా ఉంది. నిజానికి ఈ ప్యాలెస్ సైఫ్ కి వారసత్వంగా నేరుగా లభించలేదు. సైఫ్ తండ్రి మన్సూర్ అలీ ఖాన్ మరణానికి ముందు దీనిని నీమ్రానా హోటల్స్ గ్రూప్ కి అద్దెకు ఇచ్చారు. ఆ తర్వాత సైఫ్ అలీ ఖాన్ తన సినిమాల ద్వారా వచ్చిన సంపాదనతో ఈ మొత్తాన్ని తిరిగి చెల్లించి.. ఆ ప్యాలెస్ ను సొంతం చేసుకున్నారు. ఇకపోతే సైఫ్, కరీనా కపూర్ తో పాటు వారి పిల్లలకి కూడా ఈ ప్యాలెస్ ఉమ్మడి ఆస్తిగా నిలిచింది.మరొకవైపు వారసత్వ ఆస్తులతో పాటు సైఫ్ అలీ ఖాన్, కరీనాకపూర్ ఇద్దరు కూడా సినిమాల ద్వారా, యాడ్స్ ద్వారా, వ్యాపార రంగాల ద్వారా సంపాదించుకున్న ఆస్తుల విలువ సుమారుగా రూ.1685 కోట్లు అని సమాచారం. ఇందులో సైఫ్ అలీఖాన్ నికర ఆస్తులు విలువ రూ.1200 కోట్లు అని , కరీనా నికర ఆస్తి విలువ రూ.485 కోట్లు అని తెలుస్తోంది. ఇక అలాగే వీరిద్దరూ కలిసి ముంబైలోని బాంద్రాలో ఉన్న రూ.103కోట్ల విలువైన సద్గురు శరన్ అనే అపార్ట్మెంట్ ను కొనుగోలు చేశారు. అలాగే స్విట్జర్ ల్యాండ్ లో 33 కోట్ల విలువైన చాలెట్ ని కూడా సొంతం చేసుకున్నారు. ఏది ఏమైనా కష్టార్జితంతో పాటు వారసత్వంగా వచ్చిన ఆస్తులు వీరిని అత్యంత ధనవంతులుగా మార్చేశాయని అభిమానులు సైతం కామెంట్ చేస్తున్నారు.

తండ్రి కట్ చేసిన సీన్‌ను దొంగచాటుగా కలిపిన హృతిక్!

‘కహో నా ప్యార్ హై’ ఎడిటింగ్ సమయంలో తనకు నచ్చిన ఓ షాట్‌ను తండ్రి రాకేష్ రోషన్ తొలగించడంతో హృతిక్ రోషన్ ఆందోళన చెందారట. తండ్రి స్టూడియో నుంచి వెళ్లిపోయాక ఆటోలో ఎడిటింగ్ రూమ్‌కు వెళ్లి ఆ షాట్‌ను మళ్లీ సినిమాలో చేర్చారు. మరుసటి రోజు అది చూసిన రాకేష్ రోషన్ కూడా అంగీకరించారట. బాలీవుడ్ గ్రీకు వీరుడు హృతిక్ రోషన్ తొలి సినిమా -కహో నా ప్యార్ హై- సృష్టించిన సంచలనం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన చిత్రం హృతిక్‌ను ఒక్క రాత్రిలో దేశవ్యాప్తంగా ఓవర్ నైట్ స్టార్‌గా మార్చేసింది. అయితే ఈ సినిమా బ్లాక్‌బస్టర్ విజయం వెనుక పాటలు, దర్శకత్వ ప్రతిభే కాకుండా ఓ ఆసక్తికరమైన సీక్రెట్ దాగి ఉందని ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. హృతిక్ రోషన్ ఈ సినిమా ఎడిటింగ్ సమయంలో జరిగిన ఓ మలుపును తాజాగా రివీల్ చేసారు. -కహోనా ప్యార్ హై- నిర్మాణ సమయంలో దర్శకుడు, తండ్రి అయిన రాకేష్ రోషన్ ఎడిటింగ్ రూమ్‌లో ఎంత కఠినంగా ఉంటారో? హృతిక్ వివరించారు.



తండ్రి స్టూడియో నుంచి వెళ్లిపోయాక ఆటోలో ఎడిటింగ్ రూమ్‌కు వెళ్లి ఆ షాట్‌ను మళ్లీ సినిమాలో చేర్చారు. మరుసటి రోజు అది చూసిన రాకేష్ రోషన్ కూడా అంగీకరించారట. బాలీవుడ్ గ్రీకు వీరుడు హృతిక్ రోషన్ తొలి సినిమా -కహో నా ప్యార్ హై- సృష్టించిన సంచలనం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన చిత్రం హృతిక్‌ను ఒక్క రాత్రిలో దేశవ్యాప్తంగా ఓవర్ నైట్ స్టార్‌గా మార్చేసింది. అయితే ఈ సినిమా బ్లాక్‌బస్టర్ విజయం వెనుక పాటలు, దర్శకత్వ ప్రతిభే కాకుండా ఓ ఆసక్తికరమైన సీక్రెట్ దాగి ఉందని ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. హృతిక్ రోషన్ ఈ సినిమా ఎడిటింగ్ సమయంలో జరిగిన ఓ మలుపును తాజాగా రివీల్ చేసారు. -కహోనా ప్యార్ హై- నిర్మాణ సమయంలో దర్శకుడు, తండ్రి అయిన రాకేష్ రోషన్ ఎడిటింగ్ రూమ్‌లో ఎంత కఠినంగా ఉంటారో? హృతిక్ వివరించారు. కొడుకు అన్న ప్రేమతో అనవసరమైన షాట్లను పొడిగించడం రాకేష్ రోషన్‌కు అస్సలు ఇష్టం ఉండదని.. సినిమాను నిష్పక్షపాతంగా ఎడిట్ చేసేవారని హృతిక్ తెలిపారు. ఎడిటింగ్ సమయంలో తన మీద ఉన్న మంచి షాట్‌ను కూడా తండ్రి కట్ చేయడం చూసి హృతిక్ లోలోపల ఎంతో కలవరపడ్డారట. తాను ఎంతో కష్టపడి నటించిన ఆ షాట్‌ను సినిమా నుంచి తొలగించడంతో ఏం చేయాలో తెలియక మనసులో ఆందోళనట్లు హృతిక్ గుర్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే హృతిక్ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. తండ్రి ఎడిటింగ్ రూమ్ నుంచి ఇంటికి వెళ్లిన అనంతరం హృతిక్ సైలెంట్ గా ఆటో ఎక్కి ఎడిటింగ్ స్టూడియోకి వెళ్లారు. తన దగ్గర ఉన్న స్టూడియో తాళాలతో లోపలికి వెళ్లి తండ్రి కట్ చేసిన తన ఫేవరెట్ షాట్‌ను మళ్లీ ఎడిటింగ్ టేబుల్ పైకి తెచ్చి యథావిధిగా కలిపారు. ఆ షాట్ సినిమాకు ప్లస్ అవుతుందా లేదా అని అక్కడ ఉన్న ఎడిటర్‌ను అడిగి నిర్ధారించుకున్న తర్వాతే హృతిక్ ఊపిరి పీల్చుకున్నారు. అయితే మరుసటి రోజు ఉదయం రాకేష్ రోషన్ మళ్లీ ఆ సీన్‌ను స్టూడియోలో పరిశీలించారు. తాను కట్ చేసిన షాట్ మళ్లీ సినిమాలో ఉండటం చూసి రాకేష్ రోషన్ మౌనంగా ఆలోచించి -సరే పర్వాలేదు ఇది బాగుంది- అని వదిలేసేరట. ఇది హృతిక్ చేసిన పనే అని తెలిసినా రాకేష్ ఏమీ అనలేదుట. తన ఇష్ట ప్రకారం కానియండని సిబ్బందికి సూచించారుట. ఆ రకంగా కుమారిడిపై ప్రేమను రాకేష్ మరోసారి చాటుకున్నారు. హృతిక్ బాలీవుడ్ లో అంత పెద్ద స్టార్ అయ్యారంటే? కారణం రాకేష్ రోషన్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆయన సూచనలు..సలహాలతోనే స్టార్ గా ఎదిగారు. రాకేష్ రాసిన కథలు..తీసిన సినిమాలతోనే ఖాన్ త్రయానికి గట్టి పోటీనిచ్చారు. ప్రస్తుతం హృతిక్ సైతం సొంతంగా కథలు..సినిమాలు డైరెక్ట్ చేసే స్థాయికి చేరుకున్నారు. క్రిష్ -4 చిత్రానికి సంబంధించి క్రియేటివ్ పరంగా ఆయన ఇన్వాల్వ్ మెంట్ ఎంతో ఉంది.

‘ఓజి’ సిరీస్ పై థమన్ బిగ్ అప్డేట్..!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన రీసెంట్ హిట్ చిత్రమే ‘ఓజి’. చాలా ఏళ్ల తర్వాత ఓజి సినిమాతో పవన్ క్రేజ్ అంటే ఏంటో రివీల్ అయ్యింది. నెక్ట్ లెవెల్ యుఫోరియాతో విడుదల అయ్యిన ఈ సినిమా పవన్ అభిమానుల్లో ఒక ప్రత్యేక స్థానాన్ని కూడా సొంతం చేసుకోగా ఈ సిరీస్ పై సంగీత దర్శకుడు థమన్ ఇచ్చిన బిగ్ అప్డేట్ ఇప్పుడు వైరల్ గా మారింది.సుజీత్ పార్ట్ 2 స్క్రిప్ట్ ని స్పీకర్స్ పగిలిపోయే రేంజ్ లో రాసుకున్నాడని రివీల్ చేసాడు. అంతే కాకుండా ఓజి 2 మాత్రమే కాదు ఓజి 3 కూడా ఉంది అంటూ ఈ సిరీస్ పై బిగ్ అప్డేట్ ని అందించాడు. దీనితో ఓజి ఫ్యాన్స్ మాత్రం ఈ సిరీస్ విషయంలో ఓ రేంజ్ లో ఎగ్జైట్ అవుతున్నారు. కానీ ఈ రెండు సినిమాలు పూర్తి చేసే స్కోప్ పవన్ నుంచి ఎప్పటికి ఉంటుంది అనేదే అసలు ప్రశ్న. ఇక పార్ట్ 2 విషయానికి వస్తే పవన్ కళ్యాణ్ నే నిర్మాణం వహిస్తుండగా సుజీత్ బ్లడీ రోమియో తర్వాత ఈ సినిమా పట్టాలెక్కనుంది



Edited, Printed, Published and Owned by Bavanari Ravi kumar. Printed at M/s Manikanta Enterprises, H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State.
Published at H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State. Editor: Bavanari Ravi Kumar. RNI No.TELTEL/2014/55197